


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





# సుపరిపాలనా యజ్ఞానికి గొడ్డలి పార్టీ ఆటంకాలు

- 'పేదల సేవ' వేదికగా ఆ పార్టీ కుట్రలు, కుతంత్రాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి
- సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వానికి సాటి లేదు
- ఇప్పటి వరకు రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ
- 'పీఎం సేతు' ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విశాఖ రైల్వే జోన్‌తో రాష్ట్ర ప్రజల కల సాకారం
- కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరం పర్యటనలో చంద్రబాబు

2



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా "సుపరిపాలన యజ్ఞం" చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవ'లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభనుద్దేశించి సీఎం మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసకర పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి లభించిన జూన్ 4 చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇప్పటివరకు రికార్డు స్థాయిలో రూ.65,887 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేశామని వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుతో రాష్ట్ర ప్రజల కల సాకారమైందన్నారు. వైసీపీ నేతల కుట్రలు, కుతంత్రాల రాజకీయాలు సాగనివ్వమని హెచ్చరించారు. 'స్వర్ణాంధ్ర విజన్ -2047' తమ లక్ష్యమన్నారు. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తరలి వస్తున్నాయని, యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది జూలై నాటికి పోలవరం ఎడమ కాలువ పనులను పూర్తి చేసి విశాఖపట్నం వరకు నీరు తీసుకెళ్తామని ప్రకటించారు.

## నేడు టీడీపీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు కీలక భేటీ



నియోజకవర్గాల అభివృద్ధిపై దిశానిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి

- వివరాలు 4 లో..

## ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారం

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద కూటమి నాయకుల సంబరాలు



6

# సమర్థ నాయకత్వమే మా బ్రాండ్

- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- 2028 నాటికి అమరావతి 'ప్రభుత్వ కోర్' దేశానికి అంకితం
- ముంబయి సదస్సులో మంత్రి నారా లోకేష్



5

సమర్థవంతమైన నాయకత్వం, బుల్లెట్ వేగంతో కూడిన నిర్ణయాలే ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా నిలబెడతాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు పేరుతో బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబయిలో ఇండియా కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్ పలుప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్ కేవలం 13 నెలల్లోనే విశాఖకు రావడం ఏపీ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనమన్న ఆయన రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ప్రకటించారు. రాష్ట్రంలో కేవలం ఒకే నగరాన్ని కాకుండా కోస్తా తీరం వెంబడి మూడు విభిన్న ఎకనామిక్ రీజియన్లను, 22 పారిశ్రామిక క్లస్టర్లను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచ స్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరంగా రూపుదిద్దుకుంటున్న అమరావతి రాజధాని పనులు పూర్తిస్థాయిలో పరుగులు పెడుతున్నాయని.. 2028 నాటికి అమరావతి ప్రభుత్వ భవనాల సముదాయం పూర్తి చేసి దేశానికి అంకితం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



## 'బుల్లెట్' వేగంతో ఏపీ పారిశ్రామిక ప్రగతి

రాయల్ ఎన్‌ఫీల్డ్ బృందంతో మంత్రి నారా లోకేష్ భేటీ

- వివరాలు 4 లో..



## ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానిస్తారా?

- కూటమికి ఆదరణ ఓర్వలేకే దుష్ప్రచారం
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

- వివరాలు 7 లో..




## గొడ్డలి పార్టీపై యువత తిరుగుబాటు

- ఫేక్ ప్రచారాలపై గర్జించిన డీఎస్సీ అభ్యర్థులు
- విశాఖ తీరంలో రౌండ్ టేబుల్ సమావేశం

- వివరాలు 10 లో..



## మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుతంత్రం

- 16వేల మంది ఉపాధ్యాయులపై వేటుకు యత్నం
- 'శాప్' చైర్మన్ అనిమిని రవినాయుడు

- వివరాలు 9 లో..

## రెండువారాలు యోగాంధ్ర కార్యక్రమాలు

- రాష్ట్రవ్యాప్తంగా భారీ ఏర్పాట్లు
- కోటి మంది భాగస్వామ్యం
- మంత్రి సత్యకుమార్ యాదవ్



- వివరాలు 11 లో..



## సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే

# రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారు

- విద్వేషాలు రగిల్చేలా వైసీపీ కుట్రలు, కుతంత్రాలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది ఆ పార్టీ కార్యకర్తే
- సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వానికి సాటి లేదు
- కూటమి వచ్చినప్పటి నుంచి రూ.65,887 కోట్ల మేర పెన్షన్ల పంపిణీ
- 'పీఎం సేతు' ద్వారా ఏపీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- విశాఖ రైల్వే జోన్‌తో రాష్ట్ర ప్రజల కల సాకారం
- 'పేదల సేవ'లో కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో పర్యటన

తుని (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు వైసీపీ అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతోందని, ఈ అంశాన్ని గుర్తించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని ఘటనల్ని ప్రస్తావిస్తూ వైసీపీ నేతల డ్రామాలను ఎండగట్టారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో' ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. ప్రజా వేదిక సభకు హాజరై ప్రసంగించిన ఆయన వైసీపీ చేస్తున్న కుట్రలను ప్రజల ముందుంచారు. ఆ పార్టీ నేతలు ఫ్రస్టేషన్‌తో ప్రతి అంశాన్నీ వివాదం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "గత పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రీ పగలూ శ్రమిస్తున్నాం. అయినా వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగిస్తోంది. సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు కుతంత్రాలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని హత్యచేసి తొలుత గుండెపోటు అన్నారు. గొడ్డలితో నరికి చంపి డ్రామాలు ఆడారు. ఒక్క ఛాన్స్ అని మోసం చేసి కోడికత్తి, గులకరాయి నాటకాలు వేశారు. ఇటీవల జరిగిన కొన్ని ఘటనల్ని ప్రజలు తెలుసుకోవాలి. పాలన వైకుంఠపాళి కాకూడదన్నదే మా విజ్ఞప్తి. గత



పాలకులు ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. కూటమి అధికారంలోకి వచ్చాకే 241 కోర్టు కేసులు పరిష్కరించాకే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం. గతంలో జాబ్ క్యాలెండర్ అని చెప్పి ఎగ్గొట్టారు. మేం వచ్చాకే జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. అత్యంత పటిష్టంగా టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం. కంప్యూటర్ సిస్టమ్ ద్వారా ఎంపిక ప్రక్రియ జరిగింది. 40 వేల ప్రశ్నలు, 25 రకాల ప్రశ్నపత్రాలతో ఎక్కడా అక్రమాలు జరగకుండా భర్తీ ప్రక్రియ నిర్వహించాం. ఫ్రస్టేషన్‌లో ఉన్న వైసీపీ దీనిని కూడా వివాదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని ఆలోచన చేసింది. సమాజంలో అశాంతి రేపాలని ప్రయత్నాలు జరిగాయి. జాగ్రత్తగా ఉండబట్టే గట్టిగా సమాధానం ఇవ్వగలిగాం. పరామర్శలకు వెళ్తూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లోకి విసిరేసి పోయారు. కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి హత్యాయత్నం అంటూ డ్రామాలు ఆడారు. దానిని మా పార్టీపై నెట్టేందుకు ప్రయత్నించారు. పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి మోటారు సైకిల్ నడుపుతూ ప్రమాదంలో చనిపోతే దానిని కూడా మాకు అంటగట్టాలని ప్రయత్నాలు జరిగాయి. సీసీ కెమెరాల సాయంతో ఈ కుట్రలను బట్టబయలు చేయగలిగాం. తిరుమలలోని కౌస్తుభం గెస్ట్‌హౌస్ దగ్గర సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లను పారేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నం చేశారు. సాక్షాత్తూ కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని అప్రతిష్ట పాల్జేసేందుకు ప్రయత్నం చేసిన వారిని ఏమనాలి. వారిది వేరే మతం కావొచ్చు. దానికి మేం తప్పు పట్టడం లేదు. కానీ కుట్రలతో హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్రం చేసే కుట్రలు సరికాదని హెచ్చరిస్తున్నాను. కడపలో పెద్ద దస్తగిరిని వైసీపీ వారే ఆస్తుల వివాదంలో హత్య చేసి టీడీపీ వారిపై నెట్టేందుకు ప్రయత్నం చేశారు. నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే. వైసీపీ వాళ్లు ధ్వంసం చేశారు కాబట్టే సాక్షి పత్రికలో ఆ వార్త రాయలేదు. కాకినాడలోనే వైసీపీ ఎమ్మెల్సీ దళితుడైన డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేశారు. కానీ వైసీపీ ఆ ఎమ్మెల్సీకి సన్మానాలు చేసింది. రాజకీయ పార్టీగా ఈ తప్పిదాలు సరిచేసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారు. కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతున్నవారి ఆటలు సాగనీయం' అని స్పష్టం చేశారు.

### రెండేళ్ల విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

"విధ్వంసం నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా జూన్ 4 తేదీ చరిత్రలో నిలిచిపోతుంది. గత పాలన అంతా విధ్వంసకరమే. బహిరంగంగా నవ్వాలని అనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్‌లు వేసి మరీ సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. దానికి నిదర్శనం పింఛన్ల పెంపు. రూ.10లక్షల కోట్ల అప్పులు, బకాయిలు ఉన్నా... పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6వేలు చేశాం. హెల్త్ పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల రూపంలో అందించాం. ఏడాదికి దాదాపు రూ.32వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వట్లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతినెలా ఒకటో తేదీనే ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. రాష్ట్రంలో 62.34 లక్షల మందికి రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం. రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 2–4 సంక్షేమ పథకాలు అందుతున్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో... ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయి. ఈ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు చేపట్టాం. 23 నెలల్లో 23లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు కూడా మన యువతకు వస్తాయి. మన రాష్ట్ర యువత ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా పరిశ్రమలు తెస్తున్నాం. కాకినాడ సమీపంలో రూ.80వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఏర్పాటు కానుంది. తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీ ఏర్పాటు చేస్తోంది. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. 'పీఎం సేతు' పథకం యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం.

- (మిగతా వివరాలు 3లో)



చైతన్యరథం






## సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే

# రాక్షసుల్లా ఆటంకం కలిగిస్తున్నారు

(2వ పేజీ తరువాయి)

ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణ ఇస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర సహకారంతో తిరిగి పునరుద్ధరించాం. అలాగే విశాఖ రైల్వే జోన్ కల కూడా సాకారమైంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఏపీ

"పేదలకు విద్య, వైద్యంలో అత్యంత నాణ్యమైన సేవలు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్య కోసం పాఠశాలల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. పాఠ్యాంశాలు మారుతున్నాయి. నాణ్యమైన విద్యనందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులు చేయకుండా యూనివర్సల్ హెల్త్ పాలసీ కూడా తీసుకొస్తున్నాం. సంజీవని పేరిట వ్యక్తిగత ఆరోగ్యం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందించి పర్యవేక్షిస్తాం. మెరుగైన జీవితాన్ని ప్రజలకు అందించేలా ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో సంజీవని అమలు చేస్తాం. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ ఏడాది జూన్‌లో యోగాంధ్రను అమరావతిలో నిర్వహిస్తున్నాం. 14 రోజులు జరిగే యోగాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిస్తున్నాను. వ్యాయామం, యోగా, మెడిటేషన్ లాంటివి చేసి మన ఆరోగ్యాన్ని మనమే పరిరక్షించుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేలా 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించాం. ప్రజలకు ప్రతి పౌర సేవను సక్రమంగా, నాణ్యంగా అందించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల



అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. శ్రీకాకుళం నుంచి ఉమ్మడి తూర్పు గోదావరి వరకు విశాఖ రీజియన్‌గా, పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకు అమరావతి రీజియన్‌గా, తిరుపతి కేంద్రంగా రాయలసీమ రీజియన్‌ను అభివృద్ధి చేస్తున్నాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడింది. ఈసారి ఎల్‌నినో కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. దీనికి మనమంతా సన్నద్ధం కావాలి. సమర్థ నీటి నిర్వహణతో ముందుగానే కాలువలకు నీళ్లు ఇవ్వగలిగాం. 2027 గోదావరి పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఏడాది జూలైలోగా పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి విశాఖ వరకూ నీరు తీసుకెళ్తాం. మత్స్యకార మహిళలకు సీవీడ్ ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నాం. మన మత్స్యకారులకు రూ.240 కోట్లతో 200 మెకనైజ్డ్ బోట్లు సబ్సిడీపై అందిస్తాం. అమీనాబాద్ ఫిషింగ్ హార్బర్ కోసం రూ.80 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4

కాకినాడ జిల్లాలో పౌరసేవలను సంతృప్తిగా అందించిన ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అభినందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు. పేదల సేవలో (పీ4) కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. పేదరికం లేని సమాజాన్ని తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాల్లో వ్యక్తులు విద్యాధికులుగా, ఆదాయం ఆర్జించేవారిగా మారాలన్నదే తన ఆకాంక్ష అన్నారు.

అనంతరం సభా వేదిక వద్ద తన అభిమాని అయిన దివ్యాంగ యువకుడిని ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. ప్రభుత్వం తరపున ఆ దివ్యాంగ యువకుడికి సహకారం అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్‌ను సీఎం ఆదేశించారు.

ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను చంద్రబాబు సందర్శించారు. తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయ ఉద్యాన పంటల సాగు మైక్రో న్యూట్రియంట్స్ తో పాటు ప్రకృతి సేద్యం దిశగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.














చైతన్యరథం




# గీత కార్మికుడి ఇంటికి సీఎం చంద్రబాబు

## సింహాచలం కుటుంబానికి అండగా ఉంటామని హామీ

## పక్కా ఇల్లు నిర్మించాలని అధికారులకు ఆదేశం



తుని (చైతన్యరథం): కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరం గ్రామంలో 'పేదల సేవలో' పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కల్లు గీత కార్మికుడు పోలవరపు సింహాచలం ఇంటిని సందర్శించారు. ఆయనకు స్వయంగా రూ.4 వేల పెన్షన్ సొమ్మును అందజేశారు. సింహాచలం కుటుంబంతో మంచంపై కూర్చుని సీఎం ఆప్యాయంగా ముచ్చటించారు. సింహాచలం మనవడిని అప్యాయంగా ముద్దాడి వారి కుటుంబ యోగక్షేమాలు, పిల్లల చదువులు, ఆదాయ మార్గాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతో ప్రమాదకరమైన, శ్రమతో కూడిన కల్లుగీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారి జీవన విధానాన్ని అభినందించారు. ఈ క్రమంలో తమకు ఒక శాశ్వత ఇల్లు నిర్మించి ఇవ్వాలని సింహాచలం ముఖ్యమంత్రిని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. సింహాచలం కుటుంబానికి తక్షణం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. గీత కార్మికులు తాటిచెట్టు ఎక్కి కల్లు గీసే సంప్రదాయ విధానాన్ని ముఖ్యమంత్రి ఆసక్తిగా పరిశీలించారు. సింహాచలం మేనల్లుడు ముసలయ్య తాటిచెట్టు ఎక్కి గీసి తెచ్చిన తాజా కల్లును చంద్రబాబు సంప్రదాయబద్ధంగా ఆకు దొన్నెలో రుచి చూశారు. ముఖ్యమంత్రి తమ ఇంటికి రావడం, తమ వృత్తిని గౌరవించి కల్లు రుచి చూడటమే కాకుండా, పక్కా ఇల్లు మంజూరు చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తూ సింహాచలం కుటుంబ సభ్యులు, స్థానిక గీత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.





# నేడు టీడీపీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు కీలక భేటీ

## నియోజకవర్గాల అభివృద్ధిపై దిశానిర్దేశం చేయనున్న ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలతో అత్యంత కీలక సమావేశం నిర్వహించనున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉదయం పది గంటల నుంచి సాయంత్రం వరకు ఈ భేటీ సుదీర్ఘంగా కొనసాగనుంది. ఇందులో ప్రధానంగా ఎస్ఐఆర్ (SIR- Special Investment Region/ ప్రత్యేక పెట్టుబడి మండలాలు లేదా వ్యూహాత్మక ప్రాంతాల అభివృద్ధి) అంశంపై చంద్రబాబు ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఎమ్మెల్యేలు ఎలా చొరవ తీసుకోవాలో వివరిస్తారు. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా కార్యాచరణ ఖరారు చేయనున్నారు. నియోజకవర్గాలవారీగా సాగుతున్న పనులు, ప్రజా ప్రతిస్పందనలపై సమావేశంలో సీఎం సమీక్షిస్తారు. రాబోయే రోజుల్లో ప్రతి ఎమ్మెల్యే నిరంతరం ప్రజల్లో ఉంటూ, సూపర్ సిక్స్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కోరనున్నారు.



# 'బుల్లెట్' వేగంతో ఏపీ పారిశ్రామిక ప్రగతి

## రాయల్ ఎన్‌ఫీల్డ్ బృందంతో మంత్రి నారా లోకేష్ భేటీ

ముంబయి: ముంబయి పర్యటనలో భాగంగా అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' లీడర్‌షిప్ బృందంతో మంత్రి లోకేష్ ముంబైలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "ఆంధ్రప్రదేశ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రస్థానం ప్రస్తుతం 'బుల్లెట్' వేగంతో దూసుకుపోతోంది. ఈ రోజు ముంబైలో రాయల్ ఎన్‌ఫీల్డ్ నాయకత్వ బృందాన్ని కలవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధి బృందం మంత్రి నారా లోకేష్‌కు తమ సంస్థకు గుర్తుగా ఒక అందమైన 'మినియేచర్ బుల్లెట్'ను జ్ఞాపికగా బహూకరించింది. ఈ సరికొత్త కానుకను అందుకోవడంపై లోకేష్ ఆనందం వ్యక్తం చేశారు.



చైతన్యరథం

# సమర్థ నాయకత్వం, స్పీడ్ ఏపీని ప్రపంచ పటంలో నిలబెట్టాయి

- గూగుల్ ఎంత ముఖ్యమో ఎస్ఎంఈ కంపెనీలు కూడా అంతే ముఖ్యం
- రాష్ట్రంలో మూడు ఎకనామిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నాం
- డేటా సెంటర్లపై ఉన్న భయాలను పోగొట్టాల్సిన అవసరం ఉంది
- అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం
- ముంబయి బ్యాంక్ ఆఫ్ అమెరికా కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేష్




ముంబయి: సమర్ధ నాయకత్వం, స్పీడ్... ఏపీని ప్రపంచ పటంలో నిలబెట్టాయని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ముంబయిలో 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు (New Frontiers of Growth) పేరుతో బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 ఇండియా కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతదేశాన్ని భవిష్యత్‌కు సిద్ధం చేయడం–ఆంధ్రప్రదేశ్ అనుభవం (Future Readying India -The Andhra Experience) అనే థీమ్‌పై నిర్వహించిన ఫైర్ సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్ పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కంట్రీ ఎగ్జిక్యూటివ్ ఇండియా సీఈవో విక్రమ్ సాహు వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ 'కొత్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రగతికి మూడు కారణాలు ఉన్నాయి. మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. నగరాలను నిర్మించడంలో, ఎకో సిస్టమ్ లను అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఇప్పుడు ఏపీలో మళ్లీ చేస్తున్నారు.

రెండోది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను తీసుకువచ్చాం. ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్ట్ ను మేము కేవలం 17 నెలల్లోనే ప్రారంభించగలిగాం. ఇది గ్రీన్ స్టీల్ రంగంలో భారతదేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డీఐ పెట్టుబడుల్లో ఒకటి కాబోతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది మనల్ని ఇతర రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా నిలబెడుతుంది.

మూడోది ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో పెట్టుబడులను విజయవంతంగా రాబడుతున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. భారతదేశానికి డేటా సెంటర్ పెట్టుబడులను తీసుకురావడానికి మేం పర్మినెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్, దానికి సంబంధించిన పన్ను నిబంధనలను మార్చాల్సి వచ్చింది. కేంద్రం సహకరించింది. డేటా సెంటర్ వచ్చింది.

## ఏఐలో టాప్‌లో ఉండాలని..

ఏఐలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండాలని చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్ నిర్మించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో మొదటి వరుసలో ఉన్నది గూగుల్. 13 నెలల్లోనే ఏపీకి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. పాలసీ, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, భూమిని గుర్తించడంలో అంతా కలిసి పనిచేశాం. స్థానిక ప్రజలను ఒప్పించడంతో వారూ సహకరించారు.

## డేటా సెంటర్లతో అనుబంధ పరిశ్రమలొస్తాయి

డేటా సెంటర్ల ద్వారా ఆర్థిక వృద్ధితో పాటు ఉద్యోగ కల్పన జరుగుతుంది. విశాఖపట్నంలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఉండటం వల్ల పెద్ద ఎత్తున ఏఐ, ఐటీ ఎకోసిస్టమ్‌ను నిర్మించవచ్చు. పవర్ ఎలక్ట్రానిక్స్, ఎయిర్ కండిషనింగ్ అనుబంధ సంస్థలకు అవకాశాలు పెరుగుతాయి. అందుకే నేను గూగుల్, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్న మరికొన్ని భాగస్వామ్య సంస్థలతో కలిసి ఈ పూర్తి ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాను.

## ఎంఎస్ఎంఈలూ ముఖ్యం

నేను అనుసరించే Speed, Simplification, Stability మా విజయానికి సూత్రాలు. గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈ కంపెనీలు కూడా అంతే ముఖ్యం. ఎందుకంటే అవి క్షేత్రస్థాయిలో అధిక సంఖ్యలో ఉద్యోగాలను కల్పిస్తాయి. మా ఎంఎస్ఎంఈలూ మంత్రి నాయకత్వంలో మేం ఇప్పుడు డీమ్డ్ పర్మిషన్స్ విధానాన్ని పరిశీలిస్తున్నాం. దీని ద్వారా మీరు మీ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు,

## అందరి సహకారంతో...

ఒక ప్రాజెక్టు కోసం భూమిని సేకరించేటప్పుడు దాని వల్ల వచ్చే ప్రయోజనాలు, అక్కడ నిర్మించబోయే ఎకో సిస్టమ్, భూ యజమానుల కుటుంబాలకు లభించే ఉద్యోగావకాశాల గురించి వివరించాలి. మూడోది భూమికి సరైన నష్టపరిహారం, పారదర్శకమైన నమూనా ఉండాలి. 1995 నుంచీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దీనిని చేసి చూపించింది.కాబట్టి ప్రజలకు మాపై నమ్మకం ఉంది. నమ్మకం లేకపోతే విజయం సాధించలేం. ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టు కోసం 3వేల ఎకరాలు, 660 కుటుం బాలు ఉన్నాయి. కానీ మేం ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడంతో వారు ఎటువంటి సమస్యలు లేకుండా భూములు ఇచ్చారు.

## డేటా సెంటర్లపై అపోహలు తొలగించాలి

డేటా సెంటర్ల విషయానికొస్తే రెండు భిన్నమైన తీవ్రమైన అభిప్రాయాలు ఉన్నాయి. డేటా సెంటర్లు మంచివని కొందరు, చెడ్డవని కొందరు అంటారు. కాబట్టి అవి మంచివి కావని నమ్మే వారితో మాట్లాడ్డం ముఖ్యం. ఉదాహరణకు... మన దేశంలో వన్ నేషన్ వన్ గ్రిడ్ ఉంది. అమెరికాలో అది లేదు. అమెరికా మనకు నమూనా కాదు. నీటి విషయానికి వస్తే..ప్రతి సంవత్సరం గోదావరి నుంచి దాదాపు 3వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోంది. ఇది వియత్నాం లేదా బ్రెజిల్ దేశాల మొత్తం నీటి వినియోగంతో సమానం. మేము నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు కేవలం ఒక టీఎంసీ నీరు మాత్రమే అవసరం. ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్.. ఒక గిగావాట్ డేటా సెంటర్ కంటే 7రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ ప్రతి ఒక్కరూ డేటా సెంటర్ గురించి మాట్లాడుతున్నారు తప్ప థర్మల్ ప్లాంట్ గురించి మాట్లాడటం లేదు. కాబట్టి యువతతో ఈ విషయాలను మాట్లాడటం.. వారి భయాలను తొలగించడం ముఖ్యం. ఆ డేటా సెంటర్లు వచ్చే ఆప్రాంత ఎంపీ స్వయంగా యువతను కలిసి ఓపెన్ చాట్ చేస్తున్నారు. అవసరమైతే జోనింగ్ నిబంధనలను మరింత సవరించడానికి కూడా మేం సిద్ధంగా ఉన్నాం. భారతదేశానికి ఇది మరింత ముఖ్యం. ఎందుకంటే మనం ఐటీ విప్లవం ద్వారా ఎంతో లబ్ధి పొందాం. కొన్ని ఉద్యోగాలు మారతాయనే విషయంలో ఎలాంటి సందేహం లేదు.

## ఉద్యోగాలు కల్పించే యువతను తయారు చేస్తాం

ఏఐని ఉపయోగిస్తూ నైపుణ్యాలను పెంచుకుని రీసెర్చ్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రెండోది మన కరిక్యులమ్‌ను మార్చాల్సిన అవసరం ఉంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి తదుపరి తరం సాంకేతికతలకు అనుగుణంగా మార్చాలి. ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆ విజన్ ఉంది. అందుకే ఆయన నాకు అటు విద్య, ఇటు ఐటీ శాఖలు రెండింటినీ ఇచ్చి వాటిని అనుసంధానించ మన్నారు. కేవలం ఉద్యోగాలు వెతుక్కునే వారు మాత్రమే కాకుండా ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా లక్ష్యం.

## వేగంగా పనిచేసే రాష్ట్రాలకే కేంద్రం మద్దతు ఇస్తుంది

విధానాల రూపకల్పన ఢిల్లీలో జరిగితే అమలు మాత్రం గల్లీల్లో జరుగుతుంది. అమలు అనేది రాష్ట్రాలు, ముఖ్యమంత్రులు, వారి బృందాల బాధ్యత. కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన విధానాలను రూపొందిస్తోంది. కానీ రాష్ట్రాలు వాటిని సొంతం చేసుకుని అమలు చేయాలి. కొన్ని రాష్ట్రాలు మిగతా వాటి కంటే బాగా చేస్తున్నాయి. ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అయిన ఏఎంసీఏ ప్రాజెక్టు గురించి మాకు 2025 ఫిబ్రవరి, మార్చిలోనే తెలిసింది. నేను రక్షణ మంత్రిని కలిసి లేఖ ఇచ్చాను. ఆ ప్రాజెక్టు గురించి మాకెలా తెలిసిందో చూసి ఆయన ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత మేం దానిని నిరంతరం ఫాలో అప్ చేశాము. ఒకసారి ఆయన సీఎం చంద్రబాబుకి ఫోన్ చేసి.. మేం సిద్ధంగా ఉన్నాము, ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందా అని అడిగారు. కేవలం 36 రోజుల్లో పుట్టపర్తిలో 600 ఎకరాల భూమి సేకరించి భారత ప్రభుత్వానికి ఉచితంగా అందించాం. కేంద్ర ప్రభుత్వం ఆశించే వేగం అది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఏదో ఒక రాష్ట్రానికే మద్దతు ఇస్తోందనే వార్తలు పూర్తిగా అవాస్తవం. వేగంగా పనిచేసే రాష్ట్రాలకే కేంద్రం మద్దతు ఇస్తుంది.

## 20 లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం

మేము కేవలం పెట్టుబడుల గురించే కాదు పాలసీలపై ఓపెన్ ఫీడ్ బ్యాక్ కూడా ఇస్తాం. ఉద్యోగాలను సృష్టించే ఏ చట్టాన్నైనా మార్చడానికి, సంస్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ఏకైక ప్రాధాన్యత. ఏఐ, రోబోటిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇప్పుడు నిజం. కానీ ఉద్యోగాలను సృష్టించే రంగాలు చాలా ఉన్నాయి. మా లక్ష్యం ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలను సృష్టించడం. ఇదే గౌరవ ప్రధానమంత్రి ప్రాధాన్యత కూడా.

## రాష్ట్రంలో మూడు ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్ 22 క్లస్టర్లను నిర్మిస్తోంది. డేటా సెంటర్లు, ఫార్మా, మెడికల్ డివైసెస్, ఐటీ, కంప్రెస్డ్ బయో గ్యాస్, అండర్ గ్రౌండ్ కోల్ గ్యాసిఫికేషన్, క్వాంటం కంప్యూటింగ్ నుంచి గ్లాస్ సిటీ, స్పేస్ సిటీ, డిఫెన్స్ సిటీ వరకు.. దాదాపు 150–200 కిలోమీటర్ల పరిధిలోనే పూర్తి తయారీ ఎకో సిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఒక టీవీని అసెంబుల్ చేయడమే కాకుండా దానికి కావలసిన ప్లాస్టిక్ హౌసింగ్, థర్మాకోల్, మాన్యువల్స్ ప్రింట్ చేసే వారు కూడా అదే ఎకో సిస్టమ్‌లో భాగం కావాలి. దీన్ని మనం ఇతర దేశాల నుంచి నేర్చుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే రెండో అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. ఇది పోర్టుల అభివృద్ధికి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలకు సమీపంలో ఉండటం వల్ల వాటి బలాన్ని ఉపయోగించుకుని కొత్త ఎకో సిస్టమ్‌లను నిర్మించడానికి సహాయపడుతుంది. గ్లాస్ సిటీ ఎందుకంటే... ఆదాయం పెరిగే కొద్దీ గ్లాస్ వినియోగం పెరుగుతుంది. మన దగ్గర దానికి కావలసిన సిలికా లభిస్తుంది. స్పేస్ సిటీ ఎందుకంటే మనకు శ్రీహరికోట లాంచ్ ప్యాడ్ ఉంది. ఉత్తరాంధ్రలో ఫార్మా ఎకో సిస్టమ్ ఉంది. విశాఖలో స్టీల్ ప్లాంట్ ఉంది. కాబట్టి వాటిని మరింత రెట్టింపు చేస్తున్నాం. మేము కేవలం ఒకే నగరాన్ని కాకుండా మూడు ఎకనామిక్ రీజియన్లను అభివృద్ధి చేస్తున్నాం.

## ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి

చంద్రబాబునాయుడు సైబరాబాద్‌ను నిర్మించారు. ఈసారి అమరావతి నిర్మిస్తున్నారు. మొదటి దశలోనే రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సేకరించి పూర్తి గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మిస్తున్నారు. విద్యా సంస్థలు, హాస్పిటాలిటీ, హాస్పిటల్స్, క్వాంటం కంప్యూటింగ్, లైఫ్ సైన్సెస్... అన్నీ ఈ కొత్త నగరంలోకి వస్తున్నాయి. దేశంలో ఒక ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించడానికి జరుగుతున్న సరికొత్త ప్రయత్నం ఇది. 2019లో ప్రభుత్వం మారడం వల్ల ప్రాజెక్టు కొంచెం నెమ్మదించింది. ఇప్పుడు పూర్తిస్థాయిలో పనులు జరుగుతున్నాయి. 2028 నాటికి ప్రభుత్వ కోర్ సిద్ధమై దేశానికి అంకితం చేస్తాము. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు ఇప్పటికే అక్కడ ఉన్నాయి. బిట్స్ తమ క్వాంటం క్యాంపస్‌ను అమరావతిలో నిర్మిస్తోంది. ఇది 18 నెలల్లో అందుబాటులోకి వస్తుంది. ఆ స్థాయిలో పనులు జరుగుతున్నాయి. రాష్ట్రాల మధ్య పోటీ ఉంటేనే దేశం గెలుస్తుంది. రాజకీయాల్లో కూడా అనేక అవకాశాలున్నాయి. మనం ఆశించిన మార్పు కోసం యువత, మేధావులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ చెప్పారు.

# పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు

- టీడీపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి
- కార్యకర్తలకు చంద్రబాబు పిలుపు




తుని (చైతన్యరథం): 'పార్టీయే సుప్రీం.. కార్యకర్తే నాయకుడు' అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని టీడీపీ శ్రేణులకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా తునిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి వరుస విజయాలు సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుచేసి ఉచిత విద్యుత్ అందించడం ద్వారా కరెంటు బిల్లుల భారాన్ని తగ్గిస్తామని తెలిపారు. రైతులకు ఉచిత వ్యవసాయ పంపుసెట్లు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్ కింద రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామ, క్లస్టర్ స్థాయి సమావేశాల్లో మహిళల భాగస్వామ్యాన్ని భారీగా పెంచాలన్నారు. పార్టీని నమ్ముకుని పనిచేసే కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా చేయడం తమ నైతిక బాధ్యత అని చంద్రబాబు చెప్పారు. ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. 25వ తేదీ నుంచి నాయకులు, కార్యకర్తలు పర్యావరణ హితంగా సైకిళ్లపై ఇంటింటి ప్రచారం చేపట్టాలని సూచించారు.

గత ఎన్నికల్లో సాధించిన 55.5 శాతం ఓట్ల కంటే మరింత ఎక్కువ ప్రజా మద్దతు సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన డిక్షనరీలో ఓటమి అనే మాట ఉండకూడదని.. ప్రతి కార్యకర్త ఏకపక్షంగా గెలుపు సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.



# మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో మంత్రి లోకేష్ భేటీ



ముంబయి: ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబైలో సోమవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయ్యారు. సాదర స్వాగతం పలికిన సీఎంను లోకేష్ మంగళగిరి చేనేత శాలువాతో సత్కరించి, శ్రీవారి ప్రతిమ అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ప్రతిమను సీఎం బహూకరించారు. ఏపీకి వచ్చిన పెట్టుబడులు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మంత్రి లోకేష్ మహారాష్ట్ర సీఎంకి వివరించారు. ఏపీ విద్యా శాఖలో తీసుకొచ్చిన సంస్కరణలు, స్కిల్ డెవలప్మెంట్ విధానాలను తెలియజేశారు. మహారాష్ట్ర ఐటీ, విద్యా శాఖల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను సీఎంను అడిగి లోకేష్ తెలుసుకున్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష సాకారం

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద కూటమి నాయకుల సంబరాలు**




విశాఖపట్నం (చైతన్యరథం): దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభమైన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద విజయోత్సవం నిర్వహించారు. ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల ఆకాంక్ష సాకారమైన సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొన్నారు. బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు. రైల్వే ఉద్యోగులు, ప్రయాణికులు సైతం వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజల నాలుగు దశాబ్దాల కల నేడు సాకారమైందన్నారు. విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధిలో నూతనోధ్యాయం ప్రారంభమైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగానే ఈ చారిత్రక ఘట్టం సాధ్యమైందన్నారు.

## యువతకు కొత్త అవకాశాలు

రైల్వే జోన్ ఏర్పాటుతో స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పల్లా తెలిపారు. రైల్వే నియామకాలు, పరిపాలనా వ్యవహారాలు స్థానిక స్థాయిలో మరింత సులభతరం అవుతాయని చెప్పారు. ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తుకు ఇది బలమైన పునాది అవుతుందని అభిప్రాయపడ్డారు.

## పోర్టు ఆధారిత అభివృద్ధికి ఊతం

విశాఖపట్నం, గంగవరం పోర్టులతో రైల్వే అనుసంధానం మరింత బలోపేతం కావడం ద్వారా సరుకు రవాణా సామర్థ్యం పెరుగుతుందని పల్లా పేర్కొన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు, వాణిజ్య కార్యకలాపాలకు ఇది విశేష ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. రైల్వే జోన్ ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, బీజేపీ గాజువాక కన్వీనర్ నరసింగరావు, కూటమి నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

**ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి నారా లోకేష్ భేటీ**



ముంబయి: ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లు నిర్వహిస్తున్న ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబయిలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్‌ల్లో ఎయిర్ ట్రంక్ భారీ డేటా సెంటర్లు నిర్మించి నిర్వహిస్తోంది. ఈభేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... 'ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోంది. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీ కనెక్స్ ఇతర ప్రధాన ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలతలు కలిగిన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. మల్టీ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకో సిస్టమ్ అభివృద్ధిపై మేం దృష్టిసారించాం.' అన్నారు.

ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లోనూ లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని, డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయని, ఏపీలో ఎయిర్ ట్రంక్ పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ కోరారు. ఎయిర్ ట్రంక్‌తో సంబంధాల పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, AI- హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు. రాబిన్ ఖుదా స్పందిస్తూ... ఎయిర్ ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్,కీలక కస్టమర్ సేవలు, హైపర్ స్కేలర్ అవసరాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

భారతదేశంలో అగ్రగామి ఏఐ, హైపర్ స్కేల్ డేటా సెంటర్ హబ్‌గా అవతరించాలన్న ఆంధ్రప్రదేశ్ దార్శనికతపై గత ఏడాది అక్టోబరులో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో అక్కడ సమావేశమయ్యారు. ఆ తర్వాత భారతదేశంలో విస్తరణ గురించి ఎయిర్ ట్రంక్ బృందం ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. భారతదేశంలో ఒక ప్లాట్‌ఫాం ఏర్పాటుచేశాక విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని ఎయిర్ ట్రంక్ బృందం తెలిపింది. ఏప్రిల్ 2026లో ఎయిర్ ట్రంక్ అధికారికంగా భారతదేశంలోకి ప్రవేశించింది. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌ల్లో ప్రాజెక్టులు కలిగి సుమారు 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రణాళికాబద్ధమైన పైప్‌లైన్‌తో పాటు బ్లాక్‌స్టోన్ మద్దతు గల డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్ లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను ఎయిర్ ట్రంక్ టేకోవర్ చేసింది. ఈ స్వాధీనం ఎయిర్ ట్రంక్‌కు తక్షణ కార్యకలాపాల స్థావరాన్ని అందిస్తుంది. ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఎయిర్ ట్రంక్ గుర్తించింది.

## పరిశ్రమల ఆధారిత నైపుణ్యాభివృద్ధికి

# జాతీయ నమూనాగా విశాఖపట్నం

**పీఎం-సేతుకు ఆమోదం పొందిన తొలి రాష్ట్రం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**



విశాఖపట్నం (చైతన్యరథం): పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి కల్పన, నైపుణ్య నిర్మాణ రంగాల్లో విశాఖపట్నం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి పారిశ్రామిక శిక్షణా సంస్థల ఆధునికీకరణ పథకం (పీఎం-సేతు) కింద వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళికకు ఆమోదం పొందిన దేశంలోని తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడం విశాఖపట్నం అభివృద్ధి ప్రస్థానంలో ఒక ముఖ్య మైన ఘట్టమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని జాతీయ స్టీరింగ్ కమిటీ, ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సంస్థ భాగస్వామ్యంతో రూపొందించిన విశాఖపట్నం ఐటీఐ క్లస్టర్ వ్యూహాత్మక పెట్టుబడి ప్రణాళికకు ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంతో పీఎం-సేతు పథకం కింద పరిశ్రమలను ప్రత్యక్ష భాగస్వాములుగా చేసుకుని అమలులోకి వచ్చిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. విశాఖపట్నం జిల్లాలోని నాలుగు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థల ద్వారా రానున్న ఐదేళ్లలో 25 వేల మందికి పైగా యువత ఈ కార్యక్రమం ద్వారా ప్రయో జనం పొందనున్నారు. రూ.200.21 కోట్ల వ్యయంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించి మెరుగైన ఉపాధి అవకాశాలకు వారిని సిద్ధం చేయనుందని తెలిపారు. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పనలను ఒకే అభివృద్ధి సూత్రంగా మలిచిన నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందని పేర్కొన్నారు. పీఎం-సేతు కేవలం శిక్షణా సంస్థల ఆధునికీకరణకే పరిమి తమై నది కాదు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా సంస్థల మధ్య ఏర్పడిన వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇది ప్రతీక అని వివరించారు. ఉక్కు, తయారీ, లాజిస్టిక్స్, స్వచ్ఛ ఇంధనం, సాంకేతిక రంగాలు, పారిశ్రామిక సేవల రంగాల్లో విశాఖపట్నం వేగంగా ఎదుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం మరింత పెరుగుతోందన్నారు. ఆ అవసరాన్ని తీర్చేందుకు విశాఖ ఐటీఐ క్లస్టర్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న 20 లక్షల ఉద్యోగాల సాధనలో ఈ కార్యక్ర మం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# డీఎస్సీపై గొడ్డలి పార్టీ నీచ రాజకీయాలు

- **ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానిస్తారా?**
- **కూటమిపై ఆదరణ ఓర్వలేక దుష్ప్రచారం**
- **మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



కొండపి (చైతన్యరథం): ప్రజల్లో ఉనికి కోసమే డీఎస్సీపై గొడ్డలి పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మండిపడ్డారు. సోమవారం సింగరాయకొండ మండలం సోమరాజు పల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉనికి కోసమే డీఎస్సీపై గొడ్డలి పార్టీ నీచ రాజకీయాలు చేస్తోంది. అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిం చి 16,347 టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోంది. మీ రాజకీయ లబ్ధికోసం కష్టపడి ఉద్యోగా లు సాధించిన టీచర్లను అవమానిస్తారా? కరప్షన్‌కి కజిన్ బ్రదర్ జగన్, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ అండ్ కో చేయని అక్రమాలు లేవు. తవ్వే కొద్దీ జగన్ పిఏ వేల కోట్ల అక్రమాలు, అవినీతి సంపాదన వెలుగులోకి వస్తున్నాయి. గత ఐదేళ్లు పాలన గాలికొదిలి దోచుకోవడం, దాచుకోవడమే పనిగా గొడ్డలి పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.


**వసతిగృహ నిర్మాణ పనుల పరిశీలన**

పేదల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అవ్వాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ఒంగోలు సంతపేటలో రూ.6 కోట్లతో నిర్మిస్తున్న ఎస్సీ బాలికల హాస్టల్ నిర్మాణ పనులను ఆయన పరిశీ లించారు. నిర్మాణ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడొద్దని సూచించారు. వీలైనంత తొందరగా పనులు పూర్తి చేసి విద్యార్థు లకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పీఎం అజయ్ కింద రూ.86 కోట్లతో రాష్ట్రంలో 25 నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం. సాస్కి నిధులు రూ.200 కోట్లతో రాష్ట్రంలోని హాస్టళ్లకు మరమ్మ తులు, అదనపు భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు.

# హజ్ యాత్రికుల రాక ప్రారంభం

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి**



అమరావతి(చైతన్యరథం): విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ద్వారా పవిత్ర మక్కా హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులు విజయ వంతంగా యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఫరూక్ వెల్లడించారు. గన్నవరం విమా నాశ్రయం నుంచి రెండు దశల్లో వెళ్లిన 333 మంది ప్రయా ణికు లు తిరిగి వస్తున్నారని పేర్కొన్నారు. పవిత్ర మక్కా హజ్ యాత్ర -2026 కోసం ఆంధ్రప్రదేశ్ నుంచి దాదాపు 2000 మంది యాత్రికులు బయలుదేరి వెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజయవంతంగా యాత్రను ముగించుకున్న హాజీల రాక ప్రారం భమైనట్లు తెలిపారు.

ఎటువంటి ఇబ్బంది లేకుండా తిరిగి తీసుకు రావడానికి మూడు ప్రత్యేక విమానాలలో వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. సౌదీ అరేబియాలోని జెడ్డా నుంచి విజయవాడకు వచ్చే యాత్రికులందరూ సురక్షితంగా రావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. మంగళ, బుధ, గురువారాలలో విజయవాడ గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి యాత్ర ముగించుకుని హాజీలు ప్రత్యేక విమానాల్లో చేరుకుంటారని తెలిపారు. రోజుకు 111 మంది చొప్పున మూడురోజుల్లో, మూడు ప్రత్యేక విమానాల ద్వారా చేరుకుంటారని వెల్లడించారు. 2వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 01:10 గంటలకు, 3వ తేదీన బుధవారం మధ్యా హ్నం 01:00 గంటలకు, 4వ తేదీన గురువారం రాత్రి 11:20 గంటలకు తిరుగు ప్రయాణికులతో వస్తున్న విమానాలు విజయ వాడకు చేరుకుంటాయని తెలిపారు.

హజ్ యాత్రికులకు విమానా శ్రయంలో ఘనస్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# పింఛన్లతో పేదలకు భరోసా

**- మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం(చైతన్యరథం): అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావుతో కలసి మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 20 వ డివిజన్ గిలకలదిండిలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను పంపిణీ చేశారు. కొందరు ప్రజలు తమ ప్రాంతంలో అర్హులైన కొంతమందికి పింఛన్లు రాలేదని పేర్కొనగా అర్హులైన ప్రతి ఒక్కరి కి పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎవరికైనా రాకపోతే తప్పకుండా పింఛన్లు అందజేసే బాధ్యత తాను తీసు కుంటానని తెలిపారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూడా. ఈరోజు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గంలోని గిలకలదిండిలో పేదల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.



దేశం మొత్తంలో కూడా ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ప్రతి సంవత్సరం ఈ పింఛన్ నిమిత్తం 35 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికి దాదాపు 60 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని వివరించారు.

# కాలుష్య నివారణకు మొక్కలు నాటుదాం

**- జ్యూట్ బ్యాగులను వినియోగిద్దాం**

**- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



బనగానపల్లె/నంద్యాల (చైతన్యరథం): బనగానపల్లె బైపాస్‌లో బత్తులూరుపాడు వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నంద్యాల విభాగం ఆధ్వర్యంలో కార్యక్ర మం జరగ్గా బనగానపల్లె ప్రజలు, రైతులు, యువత, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు రూపొందించిన జ్యూట్ బ్యాగులను పరి శీలించారు. ప్లాస్టిక్ ఫ్రీ సమాజం కోసం పర్యావరణ అను కూలమైన, నాణ్యతతో కూడిన ఈ జ్యూట్ బ్యాగులను వినియో గించాలని సూచించారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకున్న ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నంద్యాల విభాగం వారికి అభినందనలు తెలిపారు. గతంలో నా జన్మదినం సందర్భంగా బనగానపల్లె ప్రభుత్వాసుపత్రిలో నాటిన మొక్కల్లో 70 శాతం వరకు బతికాయి. రోడ్ల వెంబడి నాటిన మొక్కలను సైతం ఎంతో బాధ్యతగా సంరక్షిస్తున్నామని తెలిపారు. కాలుష్యం తగ్గాలంటే మొక్కలు పెంచడం మాత్రమే ఏకైక పరిష్కారమని తెలిపారు. ప్లాస్టిక్ ఫ్రీ బనగానపల్లె నినాదంతో 70 - 80 % బనగానపల్లెను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దామని తెలిపారు.

చైతన్యరథం

# విగ్రహాల విధ్వంసంతో కుట్రలు స్టార్ట్

## గొడ్డలి పార్టీ అరాచకాలు బట్టబయలు

- తండ్రి విగ్రహాన్నే ధ్వంసం చేయించారు
- నంద్యాల ఘటనలో వైసీపీ మనిషి
- జంబులయ్య రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడు
- స్కాముల నుంచి దృష్టి నుంచి మళ్లించడానికే
- జగన్‌రెడ్డి 'డైవర్షన్ పాలిటిక్స్
- అందులో భాగమే మెగా డీఎస్సీపై దుష్ప్రచారం
- "ప్రశ్నపత్రాల చోరీ, లీక్ జగన్‌రెడ్డికే బాగా తెలుసు
- తలలు తీయడం గొడ్డలి పార్టీ డీఎన్‌ఏలోనే ఉంది
- ఐదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగమైనా ఇచ్చారా?
- యువతను నాశనం చేయాలనుకోవడం సైకోతత్వం
- గొడ్డలి పార్టీ కుట్రలు ప్రజలు తెలుసుకున్నారు
- వైసీపీ పెయిడ్ ఆర్టిస్టుల కలెక్టరేట్ ముట్టడిని
- యువత పూర్తిగా తిప్పికొట్టి బుద్ధి చెప్పారు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలు కప్పి పుచ్చుకోవడానికి వైసీపీ సరికొత్త డ్రామాలకు తెరలేపు తోందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తా రు. నంద్యాలలో వైఎస్ విగ్రహం ధ్వంసం కేసులో డ్రామా బయట పడింది..అసలు దొంగలు ఎవరో తేలిపోయారు..వైసీపీ నేతలే ఆ విగ్రహాన్ని ధ్వంసం చేసి కూటమి ప్రభుత్వంపై నెట్టాలని చూసి అడ్డంగా దొరికిపోయారని మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో మీడియా సమావేశంలో గొడ్డలి పార్టీ కుట్రలను ఎండ గట్టారు. ప్రెస్‌మీట్‌లో నేను చాలా అమాయకుడిని, మా తాత దైవాంశ సంభూతుడు అని జగన్‌రెడ్డి చెప్పుకున్నారు. ఆయన మాట్లాడిన కాసేపటికే వారి సొంత ప్రాంతంలోనే వందలాది కుటుంబాలు రోడ్డుపైకి వచ్చి తమ వారిని ఎలా అన్యాయంగా చంపేశారో ఫొటోలతో సహా చూపిస్తూ ఆందోళనలు చేయడం ఆ పార్టీ అసలు రంగును బయటపెట్టిందన్నారు. జగన్‌రెడ్డి పీఏ కేఎన్‌ఆర్ ఇంట్లోనే వేల కోట్ల బినామీ ఆస్తులు బయటపడ్డాయి. పీఏకే ఇన్ని బినామీలు ఉంటే ఇక అసలు సూత్రధారికి ఇంకెన్ని వేల కోట్ల బినామీ ఆస్తులు ఉంటాయో రాష్ట్ర ప్రజలు చర్చించు కుంటున్నారు. ఈ చర్చ నుంచి తప్పించుకోవడానికే రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత బాబాయిని దారుణంగా చంపేసి ఆ నిందను కూడా ఇతరులపై వేయాలని చూసిన చరిత్ర ఆ గొడ్డలి పార్టీదని దుయ్యబట్టారు. మనుషులైనా, విగ్రహాలైనా సరే తలలు నరకడం, ధ్వంసం చేయ డం ఆ పార్టీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. గతంలో హైదరాబాద్ ప్రశాంతంగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రిని గద్దె దించాలనే కుట్రతో బతుకమ్మ పండుగ వేళ కూడా అలజ డులు సృష్టించారు.. తాత, తండ్రి నుంచి ఈ అలజడుల రాజకీ యం వైసీపీ డీఎన్‌ఏలోనే ఉందని విమర్శించారు. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం తల భాగం తొలగించి ఆ నెపం తెలుగుదేశం పార్టీపై వేయాలని ప్రయత్నించారు. చివరకు ఆ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డికి అత్యంత ఆప్తుడైన జంబులయ్య అనే వ్యక్తేనని వీడియో సాక్ష్యాలతో సహా దొరికిపోవడంతో వారి ముఖాలకు రంగులు ఊడిపోయాయన్నారు. జంబులయ్య భార్యకి గత 2019 నుంచి మెప్మాలో సీఆర్పీగా పనిచేస్తోంది..ఆమెకు ఆ ఉద్యోగం ఇచ్చింది కూడా ఆ మాజీ ఎమ్మెల్యేనేనని మంత్రి ఆధారాలను బయట పెట్టారు. సొంత విగ్రహాలను సొంత మనుషులతోనే ధ్వంసం చేయించి రాజకీయం చేసే ఇలాంటి వ్యక్తులకు పార్టీ అధినేతగా ఉండే అర్హత ఉందా? అని ప్రశ్నించారు.

### అలజడులు సృష్టించేందుకు కుట్రలు

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందడం గొడ్డలి పార్టీకి ఇష్టం లేదు. రాష్ట్రంలో ఎప్పుడూ అలజడులు సృష్టించాలి. యువతకు ఉద్యోగాలు, ఉపాధి రాకూడదు. కొత్త పరిశ్రమలు రాకుండా వచ్చే వాళ్లను భయపెట్టి తరిమికొట్టాలి. ఇదే ఏకైక అజెండా. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చ రించారు. ప్రజల దృష్టి మరల్చడానికి తమ కార్యకర్తల చేతుల్లో జెండాలు పెట్టి డీఎస్సీ గొడవల పేరుతో రోడ్లపైకి పంపించారు.. ఒకవేళ ఈ పని వేరే ఎవరైనా చేసి ఉంటే తమ సొంత పత్రిక 'సాక్షి'లో ఫ్రంట్ పేజీలు వేసి రాష్ట్రమంతా నిప్పు పెట్టేవారు..కానీ సొంత మనిషే దొరికిపోయేసరికి ఆ వార్తను తొక్కిపెట్టి కొత్త డ్రామాలకు తెరలేపారని ధ్వజమెత్తారు.

### గతంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారు

గతంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ఆ నిందను తెలుగుదేశం పార్టీపై వేయాలని చూశారని గుర్తుచేశారు. మీ సొంత కార్యకర్త సింగయ్య మీ కారు కింద పడి పుచ్చకాయలా నలిగి చనిపోతే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించే సమయం లేదా మీకు? ప్రాణం ఉన్న మనుషుల కంటే మీకు విగ్రహాలే ఎక్కువయ్యాయా? అని నిలదీశారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు ప్రభుత్వం తెచ్చిన ఎన్నో కంపెనీలపై కోర్టుల్లో కేసులు వేసి పరిశ్రమలను అడ్డుకుని ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన ఘనత గొడ్డలిపార్టీదని దుయ్యబట్టారు. మొన్నటికి మొన్న నిరుద్యోగుల కోసం డీఎస్సీ నిర్వహిస్తుంటే దానిపై కూడా కోర్టులకు వెళ్లి స్టేలు తేవాలని ఎన్నో కుట్రలు పన్నారు.. అన్నింటి నీ అధిగమించి అత్యంత పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియను ముందుకు తీసుకెళుతుంటే దాన్ని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. కేవలం తమ రాజకీయ ఉనికి కోసం అల్లర్లు సృష్టించాలని చూస్తే.. అనవసరమైన వదంతులు వ్యాప్తి చేస్తే కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ నీచమైన ఆటలను రాష్ట్ర ప్రజలంద రూ గమనిస్తున్నారు..వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

### నిరుద్యోగులను వంచించిన చరిత్ర గొడ్డలిపార్టీది

గత వైసీపీ హయాంలో నిరుద్యోగులను దారుణంగా వంచిం చారు. 2019లో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక అమరావతిని నాశనం చేశారు, యువత భవిష్యత్తును అంధకారం చేశారు. ఐదేళ్ల మీ పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగమైనా ఇచ్చారా? ఒక్క కానిస్టేబుల్ పోస్టునైనా భర్తీ చేశారా? నిరుద్యోగులను రోడ్డున పడేసిన మీకు మెగా డీఎస్సీపై మాట్లాడే అర్హత ఎక్కడిది? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే లోకేష్ యువత ఉపాధిని ఒక సవాల్‌గా తీసుకున్నారు. ముఖ్యమంత్రి తొలి సంతకంతోనే 16,347 పోస్టుల తో మెగా డీఎస్సీని ప్రకటించారు. ఈ పరీక్షలను ఎలాంటి అవినీ తి, అక్రమాలకు తావులేకుండా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో అద్భుతంగా నిర్వహించారు. దేశంలో గేట్, క్యాట్, ఐబీపీఎస్, ఎన్‌టీఏ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలు ఏ రకమైన పారదర్శక సాంకే తిక విధానాన్ని వాడుతాయో.. అదే విధానంతో ఎక్కడా హ్యూమన్ ఇంటర్వెన్షన్ (మానవ జోక్యం) లేకుండా సూపర్ క్లారిటీగా ఈ ప్రక్రియ జరిగింది. ఒక విద్యార్థికి వచ్చిన ప్రశ్నపత్రం మరొకరికి రాకుండా ఆటోమేటెడ్ టెక్నాలజీతో చేస్తుంటే.. దీనిపై కూడా వైసీపీ నేతలు 'డేటా డిలీట్ అయింది, లీక్ అయింది' అంటూ బురదజల్లుతూ నిరుద్యోగులను రెచ్చగొట్టి రోడ్లపైకి పంపుతున్నా రని మండిపడ్డారు.

### మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి కేసులూ వేశారు

మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి గతంలో కోర్టు కేసులు వేసి విఫలమయ్యారు. "ప్రశ్నపత్రాలు దొంగిలించడం, లీక్ చేయడం గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డికే బాగా తెలుసు. గతంలో హైదరాబాద్‌లో పదో తరగతి చదివే రోజుల్లోనే ఆయన క్వశ్చన్ పేపర్ దొంగిలించి లీక్ చేయలేదా? అని ప్రశ్నించారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రి పదవి కోసం హైదరాబాద్‌లో ఏ రకంగా అశాంతి, అల్లర్లు సృష్టించారో.. ఇప్పుడు ఏపీలో కూడా అదే కుట్ర ను అమలు చేయాలని చూస్తున్నారు. నిరుద్యోగులు శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో చేరాలనే ఆశతో ఉంటే నీళ్లు చల్లాలని గొడ్డలి పార్టీ కుతంత్రాలు పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబో యే తరాలైన జెన్ జీ, జెన్ ఆల్ఫా పిల్లలకు సైతం భవిష్యత్తులో ఉపాధి ఎలా కల్పించాలనే తపనతో ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పగలు రాత్రి కష్టపడుతున్నారు. ఇప్పటికే 24 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో క్షేత్రస్థాయి లో పకడ్బందీ ప్రణాళికలు అమలవుతున్నాయని తెలిపారు.

# గొడ్డలి పార్టీ పిలుపును యువత తిప్పికొట్టారు



మెగా డీఎస్సీపై నిరుద్యోగులను రెచ్చగొట్టాలని వైఎస్సార్‌సీపీ ఇచ్చిన కలెక్టరేట్ల ముట్టడి పిలుపు పూర్తిగా అట్టర్‌ఫ్లాప్ అయిందని ఎద్దేవా చేశారు. ఈ ఆందోళనల్లో ఎక్కడా అసలైన నిరుద్యోగ యువత పాల్గొనలేదు. యువతకు కూటమి ప్రభుత్వం మీద, తెలుగుదేశం పార్టీ మీద పూర్తి నమ్మకం ఉంది. కలెక్టరేట్ల బయట తిరిగింది వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులు, నాయకులు, ఆ పార్టీ గుండా లు మాత్రమేనని స్పష్టం చేశారు. మాయ మాటలతో చిచ్చు పెట్టా లని చూస్తే యువతే ఆ పార్టీకి సమాధి కడుతుందని.. ఇప్పటికైనా ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. గత ఐదేళ్లలో వీళ్లు చేసిన లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ బాగోతా లన్నీ ఇప్పుడు ఆధారాలతో సహా దొరికిపోతున్నాయి. మరోపక్క, తమ పూర్వీకుల హత్యాకాండపై బాధితులు రోడ్లపైకి వచ్చి ధర్నా లు చేస్తున్నారు. ఈ భయంతోనే.. నంద్యాలలో తమ సొంత తండ్రి విగ్రహం తలకాయను తమ మనుషులతోనే తీయించి మళ్లీ వీళ్లే ధర్నాలకు దిగారు. ఇలాంటి (వికృత) మనస్తత్వం ఉన్న వ్యక్తిని, పార్టీని ప్రపంచంలో ఎక్కడా చూడం. అందుకే ఆయన గొడ్డలి పార్టీకి అధినేత అయ్యాడు. వైసీపీ హయాంలో ఉద్యోగాలు అమ్ము కున్న చరిత్ర వారిది. యువత జీవితాలతో ఆ పార్టీ చెలగాటం ఆడుతోంది. ప్రతి ఇంట్లో ఒక చదువుకున్న వ్యక్తి, ఒక వ్యాపారవేత్త ఉండాలనే లక్ష్యంతోనే 'ఎవ్రీ హౌస్ వన్ ఆంట్రప్రెన్యూర్' (ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త) అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ప్రతిదానికీ అడ్డంకులు సృష్టించాలని చూస్తే యువత ఊరుకోరని హెచ్చరించారు.

# మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుతంత్రం

- యువతలో అలజడి రేకెత్తించేందుకు ప్రణాళిక
- ఓట్లు వేయలేదని కక్ష సాధింపుతోనే అరాచకాలు
- రాష్ట్రంలో అశాంతి సృష్టించడమే వైసీపీ లక్ష్యం
- కోట్లు ఖర్చు పెట్టి కోర్టుల్లో నాడు తప్పుడు కేసులు
- వైసీపీ పాలనలో స్పోర్ట్స్ కోటాలో 2 వేల పోస్టులు
- ఏ ప్రతిపాదికన భర్తీ చేశారు?
- దానిపై చర్చించడానికి గొడ్డలి పార్టీ సిద్ధమా?
- బాబాయ్‌ని గొడ్డలిపోటుతో చంపినట్లు
- 16 వేల ఉపాధ్యాయులపై గొడ్డలివేటుకు యత్నం
- వర్శిటల్లో పోస్టుల భర్తీని అడ్డుకోవడానికీ కుట్రలు
- కష్టపడి ఉద్యోగాలు పొందితే బురదజల్లుతున్నారు
- వారి కన్నీళ్లకు గొడ్డలిపార్టీ అధినేత ఏం చెబుతారు
- మానసికంగా వారిని చంపేద్దామకుంటున్నారా?
- స్పోర్ట్స్ కోటాపై బహిరంగ చర్చకు సిద్ధమా?
- శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజం



మంగళగిరి (చైతన్యరథం): మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుతంత్రం బయటపడిందని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. నిరుద్యోగ యువతపై జగన్ అండ్ బ్యాచ్ వ్యవహ రిస్తున్న తీరు చూస్తుంటే గొడ్డలితో కసకసకస నరికినట్టుందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర యువత, నిరుద్యోగులు జగన్‌రెడ్డిని కేవలం 11 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారనే కక్షతో యువత జీవి తాలు సర్వనాశనం అయిపోవాలని జగన్ అండ్ కో కంకణం కట్టుకున్నట్టుందని మండిపడ్డారు. ఈ గొడ్డలి పార్టీ వ్యవహారం చూస్తుంటే నిరుద్యోగులపై పగబట్టినట్టు స్పష్టమవుతోందని విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులపై గత ఐదున్నరేళ్లుగా ఈ గొడ్డలి పోటు సాగుతూనే ఉంది.

2019 ఎన్నికల ముందు జగన్‌రెడ్డి ఊరూరా తిరుగుతూ నేను మీ మేనమామగా ఉంటా..అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పెడతా, ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తా అని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చాక అసలు రంగు బయటపడింది. రెండు మూడేళ్లు గడిచినా ఉద్యోగాలు లేక నిరు ద్యోగులు రోడ్లెక్కి ప్రశ్నిస్తే జగన్ రెడ్డి, ఆయన విద్యాశాఖ మంత్రి కలిసి అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రంలో అసలు టీచర్ పోస్టులే ఖాళీగా లేవని సిగ్గులేకుండా అబద్ధాలు చెప్పారు. చివరకు ఎన్నికలకు రెండు నెలల ముందు తూతూమంత్రంగా 6 వేల పోస్టులతో ఒక బోగస్ నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్ కాస్తా కోర్టు కేసుల్లో చిక్కుకుపోయింది. గతంలో యువగళం పాదయాత్రలో లోకేష్, చంద్రబాబును నిరుద్యోగులు కలిసినప్పుడు కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారు. అది కూడా ఏకంగా 16,300 పైచిలుకు పోస్టులతో రికార్డు స్థాయి నోటిఫికేష న్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక గొడ్డలి బ్యాచ్ మొదటి వారం నుంచే కుట్రలు మొదలుపెట్టిందని ధ్వజమెత్తారు.

## గొడ్డలి పార్టీకి యువత సమాధి ఖాయం

నిరుద్యోగులకు ఎలాగైనా ఉద్యోగాలు రాకూడదనే దుర్బుద్ధితో నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి కోర్టుల్లో ఏకంగా 240 కేసులు వేశారు. జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా లోకేష్ నిరుద్యోగుల పక్షాన నిలబడ్డారు. అధికారులు, న్యాయ నిపుణులతో సమర్థవం తంగా కోర్టులకు వివరణ ఇప్పించి ఎక్కడికక్కడ అడ్డంకులన్నిం టినీ తొలగించారు. జగన్ బ్యాచ్ వేసిన కేసులను తిప్పికొట్టి ఈరోజు డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి నిరుద్యో గుల కలలను సాకారం చేశారు. మీ గొడ్డలి రాజకీయాలు, కుట్రలు ఇక సాగవు. నిరుద్యోగుల జీవితాలను నాశనం చేయాల ని చూస్తే ఈ రాష్ట్ర యువత మిమ్మల్ని రాజకీయంగా శాశ్వతంగా పూడ్చిపెట్టడం ఖాయం. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ నిరుద్యో గులకు, యువతకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## డీఎస్సీపై ఎందుకు కోర్టుకు వెళ్లారు?

మెగా డీఎస్సీని ఎలాగైనా ఆపాలి..ఈ రాష్ట్రంలో నిరుద్యోగు లకు ఉద్యోగాలు రాకూడదు..టీచర్ పోస్టులు భర్తీ కాకూడదు అని కోట్లు ఖర్చు పెట్టి సుప్రీంకోర్టు దాకా వెళ్లిన ఈ గొడ్డలి బ్యాచ్.. ఈరోజు ఏ మొహం పెట్టుకుని నిరుద్యోగులకు అండగా ఉంటా మంటూ నాటకాలాడుతోంది? అని ప్రశ్నించారు. చివరకు నిరుద్యోగులకు నియామక పత్రాలు ఇస్తారనగా ముందు రోజు రాత్రి కూడా కోర్టుల్లో వాదనలు వినిపించేలా ఇంత నీచంగా ప్రవర్తించింది మీరు కాదా? నిరుద్యోగులపై ఇంతలా గొడ్డలి పోటు పొడిచిన మీరు ఈరోజు డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, నిరుద్యోగులకు ఒక అన్నలాగా నారా లోకేష్ దగ్గరుండి 16 వేల చిలుకు డీఎస్సీ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేశారు. ఉద్యోగా లు సాధించిన యువతను, వారి కుటుంబాలను గౌరవంగా పిలిపించి భోజనాలు పెట్టి మరీ నియామక పత్రాలు అందించా రు. ఆ నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి ఆరేడు నెలలుగా ఆనందంగా విధులు నిర్వహిస్తుంటే ఈరోజు మీ గొడ్డలి పత్రికను అడ్డం పెట్టుకుని అబండాలు వేస్తారా? అని ప్రశ్నించారు.

## ఉద్యోగార్థులపై తప్పుడు ప్రచారమా?

ఎవరికి డబ్బులు ఇచ్చారు? ఎక్కడ తప్పులు జరిగాయి? ఆధా రాలు ఎక్కడ? డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో ఏదో అవినీతి జరిగి పోయిందని ఆ గొడ్డలి పత్రిక, గలీజు పత్రిక 'సాక్షి'లో నిద్రలేస్తే చాలు విషపు రాతలు రాస్తున్నారు. అసలు స్పోర్ట్స్ సర్టిఫికెట్లు శాప్ ఇస్తుందా అని అడుగుతున్నాం. శాప్ సంస్థ సర్టిఫికెట్లు ఇవ్వదు, క్రియేట్ చేయదు. సర్టిఫికెట్లు ఇచ్చేది ఆయా క్రీడల అసోసియేష న్లు. క్రీడాకారులను ప్రోత్సహించే పని మాత్రమే స్పోర్ట్స్ అథారిటీ చేస్తుంది. కూటమి ప్రభుత్వంలో క్రీడాశాఖ అత్యంత సమర్థవం తంగా పనిచేస్తూ సర్టిఫికెట్లన్నింటినీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించి పారదర్శకంగా వెరిఫికేషన్లు నిర్వహించింది. ఈ డీఎస్సీ వ్యవహా రంలో ఎక్కడా ఒక్క బాధితుడు లేడు, డబ్బులిచ్చినోడు లేడు, మోసపోయినోడు లేడు. చివరకు ఆరోపణలు చేసేవాడు కూడా ఎవడో తెలీదు. సంబంధం లేని వాళ్లను తెచ్చి సొంతంగా కథనా లు అల్లేస్తున్నారు. అసలు బాధితులే ఉంటే ఇప్పటివరకు ఒక్కరైనా మీడియా ముందుకు ఎందుకు రాలేదు? మేము డబ్బులు ఇచ్చామని ఒక్కడైనా ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించారు.

## కష్టపడి ఉద్యోగాలు తెచ్చుకుంటే ఏడిపించేస్తున్నారు?

గొడ్డలి పార్టీ కుతంత్రాలను రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరు. ఈ రోజు రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన టీచర్లు గొడ్డలి పార్టీ తీరుతో భయపడుతున్నారు, బాధపడుతున్నారు. ఏడెనిమిది సంవత్సరాలు కష్టపడ్డాం సార్. ఒక పూట తిని, తినక కోచింగ్ సెంటర్లలో మగ్గి మగ్గి చదివాం. లోకేష్ పుణ్యమా అని, కూటమి ప్రభుత్వం పుణ్యమా అని మా కష్టార్జితంతో డీఎస్సీలో ఉద్యోగాలు సాధించాం. కానీ ఈరోజు మేము డబ్బులిచ్చి ఉద్యో గాలు తెచ్చుకున్నామంటూ గలీజు రాతలు రాస్తుంటే రేపు మేము స్కూలుకు వెళ్లి ఆ చిన్న పిల్లలకు మా మొహం ఎలా చూపించా లి? అని కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. గొడ్డలి బ్యాచ్ నెపాలు వేస్తుం టే వాళ్లు తట్టుకోలేకపోతున్నారు. వారి కన్నీళ్లకు ఎవరు సమాధా నం చెబుతారు జగన్ రెడ్డి? రేపు ఆ టీచర్లకు ఏమన్నా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. మీ బాబాయ్‌ని గొడ్డలి పోటుతో చంపేసినట్టు, ఈ 16 వేల మంది టీచర్లను కూడా మానసికంగా గొడ్డలి పోటు పొడిచి చంపేద్దాం అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

## సచివాలయాల్లో స్పోర్ట్స్ కోటా ఏ ప్రాతిపదికన భర్తీ చేశారు?

మీ ఐదేళ్ల పాలనలో మీరు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు, ఒక్క డీఎస్సీ పూర్తి చేయలేదు, ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా భర్తీ చేస్తే స్పోర్ట్స్ కోటాలో అవినీతి జరిగిందంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. మైదా నంలో 10–15 ఏళ్లు చెమటోడ్చి క్రీడాకారులుగా మారి సాధించిన స్పోర్ట్స్ సర్టిఫికెట్లను తెచ్చుకుని ఉద్యోగాలు సాధిస్తే 'అవినీతి' అం టుంటే ఒప్పుకుంటారా? నేను వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాల్లో స్పోర్ట్స్ కోటా కింద 2,000 పోస్టులను భర్తీ చేశారు కదా? ఏ ప్రాతిపదికన భర్తీ చేశారో చెప్పండి? ఇదే సర్టిఫికెట్లతో, ఇదే అసోసియేషన్లతో, ఇదే ఫెడరేషన్లకు లేఖలు రాసి మీరు భర్తీ చేయలేదా? ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. తాడేపల్లి ప్యాలెస్, వైసీపీ కేంద్ర కార్యాలయం ఎక్కడికి రమ్మంటే అక్కడకు వస్తా. జగన్‌రెడ్డి వస్తాడో, సాక్షి విలేకరి వస్తాడో రండి అని సవాల్ విసిరా రు. అంతా పారదర్శకంగా పబ్లిక్ డొమైన్‌లో పెడితే ఏమీ లేనట్టు పిచ్చి రాతలు రాస్తారా? మీకు నచ్చినట్టు రాసేస్తే ఈ రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## శాప్‌లో వందల కోట్లు నొక్కింది వైసీపీ కాదా?

కూటమి ప్రభుత్వంపై అబాండాలు వేయడమే పనిగా పెట్టుకున్నారు. గత ఐదేళ్ల పాలనలో మీరు ఒరగబెట్టింది ఏమిటి? శాప్‌ను భ్రష్టు పట్టించి వందల కోట్లు దోచుకుంది మీరు కాదా? ఇప్పుడు మీ అవినీతి పాపాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తుంటే ఆ తప్పులను పక్కదారి పట్టించడానికే ఈరోజు పవిత్రమైన మెగా డీఎస్సీపై బురద జల్లుతూ యువతలో అలజడి రేకెత్తించే కుట్రలకు తెరలేపారు. మీ కుట్రలను అందుకే యువత తిప్పికొట్టారు. జగన్ రెడ్డి దాస్తున్న రహస్యాన్ని బట్టబయలు చేస్తున్నాం. సాక్షి పత్రికలో వస్తున్న గలీజు రాతల వెనుక అసలు కథ డీఎస్సీ కాదు, దాని వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉంది. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో దాదాపు 20 ఏళ్ల తర్వాత లోకేష్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టారు. ఆ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేక ఎలాగైనా ఆపాలనే దుర్బుద్ధితోనే ఈరోజు ఇలాంటి తప్పుడు రాతలు రాస్తున్నారు. ఇది నూటికి నూరు పాళ్లు వాస్తవం.

## నిరుద్యోగులు గొడ్డలి పార్టీ కుట్రలు గమనించాలి


వర్సిటీల్లో పోస్టులు భర్తీ చేస్తుంటే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్న గొడ్డలిపార్టీ కుతంత్రాలను నిరుద్యోగులు గమనించాలి. యూనివర్సిటీ పోస్టుల భర్తీ కాకూడదని కోర్టులకు వెళ్తూ అక్కడ కొంతమందిని రెచ్చగొడుతున్న ఈ గొడ్డలి బ్యాచ్.. రాబోయే ఆగస్టులో జరగబోయే తదుపరి డీఎస్సీని కూడా అడ్డుకోవాలని చూస్తోంది. జగన్‌రెడ్డి తన పార్టీ కార్యకర్తలతో అంతర్గతంగా ఏం చెబుతున్నాడో తెలుసా? 'రాష్ట్రంలో ఇంకో డీఎస్సీ రాకూడదు, దాన్ని కూడా అడ్డుకోవాలి.. కోర్టులకు వెళ్లండి, కోట్లు ఖర్చు పెట్టండి, ఎలాగైనా ఆపండి' అని ఆదేశాలు ఇస్తున్నాడు. ఎంత దారుణం! ఎంత నీచం! రాబోయే నోటిఫికేషన్లను అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. కేవలం మీకు ఓట్లేయలేదనే కక్షతో ఇంతలా దిగజారుతారా? ఈ కుట్రలను నిరుద్యోగులు తిప్పికొ ట్టాలని పిలుపునిచ్చారు.

## కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తుంది వైసీపీ పెయిడ్ బ్యాచ్

ఈరోజు జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కలెక్టరేట్ల వద్దకు పొమ్మంటు న్నారు, ధర్నాలు చేయమంటున్నారు. గతంలో నిరుద్యోగులు, విద్యార్థి సంఘాలు మీ ఇంటి దగ్గరకు వచ్చి "అయ్యా.. డీఎస్సీ ఇస్తానన్నావు, జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నావు, ఎప్పుడు ఇస్తావు? అని ప్రశ్నిసే రేప్ కేసులు పెట్టించింది వాస్తవమా కాదా? అటెంప్ట్ టు మర్డర్ కేసులు పెట్టి జైళ్లలో పెట్టించింది వాస్తవమా కాదా? ఈరోజు సిగ్గులేకుండా నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామంటే ఈ రాష్ట్రంలో ఎవరు నమ్ముతారు? అని ప్రశ్నించారు. ఈరోజు వైసీపీ నేతల ముసుగులో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తోంది అంబటి రాంబాబు, పేర్ని నాని.. వీళ్లంతా ఎవరు? వీళ్ల వెనుక ధర్నాల్లో కూర్చునేది అసలైన నిరుద్యోగులు కాదు.. గంజాయి బ్యాచ్, పిక్ పాకెటర్స్, చైన్ స్నాచర్స్, పెయిడ్ బ్యాచ్.

## రాబోయే డీఎస్సీ, గ్రూప్ 1,2కి ప్రిపేర్ కండి

మన యువ నాయకుడు లోకేష్ 10,000 పోస్టులతో సరికొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. మీరెవ్వరూ అధైర్యపడకండి. రాబోయే డీఎస్సీకి ప్రిపేర్ అవ్వండి, గ్రూప్–1, గ్రూప్–2 పరీక్ష లకు సిద్ధమవ్వండి, దాంతోపాటు యూనివర్సిటీ పోస్టులకు చదు వుకోండి. ఈ కూటమి ప్రభుత్వం ప్రతి నిరుద్యోగికి కొండంత అండగా ఉంది. మీకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. గొడ్డలి పార్టీ రోజుకో రాజకీయం చేస్తూ పరిశ్రమలపై కూడా కోర్టులకు వెళుతోంది. ఈ రాష్ట్రానికి పరిశ్రమలు రాకూడదా? పెట్టుబడులు రాకూడదా? నిరుద్యోగ యువత భవిష్యత్తుతో గొడ్డలిపార్టీ చెలగాటమాడుతుందని ధ్వజమెత్తారు.



# గొడ్డలి పార్టీపై యువత తిరుగుబాటు

- ఫేక్ ప్రచారాలపై గర్జించిన డీఎస్సీ అభ్యర్థులు
- ఒక్క ఉద్యోగం భర్తీ చేయకపోగా దుష్ప్రచారమా?
- రాష్ట్ర అభివృద్ధిని, పెట్టుబడులను అడ్డుకోవడం,
- అలజడులు సృష్టించడమే గొడ్డలి పార్టీ లక్ష్యం
- రౌండ్ టేబుల్ సమావేశంలో నినదించిన యువ టీచర్లు
- గొడ్డలి పార్టీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు
- ఉద్యోగార్థులతో ఆటలు సిగ్గుచేటు: ఎమ్మెల్సీ చిరంజీవి
- సైకో బ్యాచ్ కుట్రలను యువత తిప్పికొట్టాలి: ప్రణవ్‌గోపాల్




విశాఖపట్నం (చైతన్యరథం): మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాలపై విశాఖ తీరంలో నిరుద్యోగ యువత గర్జించింది. కడుపు మాడ్చుకుని కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించిన తమను వైసీపీ తీవ్ర అవమానాలకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, వీఎంఆర్ డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమా వేశంలో సుమారు 600 మంది నిరుద్యోగ యువతతో పాటు డీఎస్సీలో జాబ్ సాధించిన అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సమావే శంలో యువత.. గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలపై విరుచుకు పడ్డారు. ఐదేళ్లు ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తి చేయకుండా నిరుద్యోగులను తీవ్రంగా వంచించిన జగన్‌రెడ్డి.. ఉద్యోగాలు కల్పించిన కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. వైసీపీ నాయకులు రిజర్వేషన్లపై కనీసం అవ గాహన లేకుండా మాట్లాడి నిరుద్యోగులను తీవ్రంగా అవమాని స్తున్నారని ధ్వజమెత్తారు.

### యువతతో రాజకీయాలు సిగ్గుచేటు: ఎమ్మెల్సీ చిరంజీవి

ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగాలు సాధించిన డీఎస్సీ అభ్యర్థులతో గొడ్డలి పార్టీ రాజకీ యాలు చేయడం బాధాకరమమన్నారు. నిరుద్యోగ యువతతో రౌడ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆయన.. గొడ్డలి పార్టీ ఎన్ని కేసులు వేసిన కేవలం 150 రోజుల్లో 16 వేల ఉపాధ్యాయుల నియామకం చేపట్టి చంద్రబాబు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. డీఎస్సీపై సుమారు 242 కేసులు వేస్తే వాటిని పరిష్కరించి పార దర్శకంగా పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. 1998లో కేవలం 136 రోజుల్లో 36 వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని గుర్తు చేశారు. ప్రతీ 100 మంది ఉపాధ్యాయుల్లో 70 మంది తెలుగుదేశం హయంలోనే ఉపాధ్యా యులుగా నియమితులు అయ్యారని గుర్తు చేశారు. "కూటమి ప్రభుత్వం వచ్చి 23 నెలలు అవుతుంది. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. యువతకు 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. నారా లోకేష్ తన పుట్టిన రోజు వేడుకలకు సైతం దూరంగా ఉండి విదేశాలకు వెళ్లి పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ప్రభుత్వం పని చేస్తోంది. ప్రపంచాన్ని సెర్చ్ చేసే గూగుల్ విశాఖ ను సెర్చ్ చేసుకుంటూ వచ్చింది. ఆర్సెలార్ మిత్తల్, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి. భారతదేశంలో ఒకప్పుడు పెట్టుబడులు అంటే మహారాష్ట్ర, గుజరాత్ కానీ.. ఇప్పుడు మన రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు వస్తున్నాయి. అమెరికా వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన అవసరం లేదు. యువతకు జరుగుతున్న మేలును చూసి తట్టుకోలేక గొడ్డలి పార్టీ అనేక అసత్య ఆరోపణలు చేస్తుంది. కానిస్టేబుల్ అభ్యర్థులను కూడా అలానే కేసులు వేసి ఇబ్బంది పెట్టారు. నిరుద్యోగుల కన్నీరు చూసి కూటమి ప్రభుత్వం రాగానే కేసులు పరిష్కరించి 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. జాబ్ క్యాలెండర్ పేరుతో జగన్‌రెడ్డి నిరుద్యోగులతో ఆటాడు కు న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉగాది రోజునా జాబ్ క్యాలెండర్ తీసుకొచ్చాం. యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 1500 అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేస్తాం. త్వరలోనే గ్రూప్ 1, 2,,3 ఉద్యోగాలు భర్తీ చేస్తాం. కానిస్టేబుల్, ఎస్‌ఐ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తాం. సచివాలయ ఉద్యోగస్థులను జగన్ రెడ్డి దగా చేశాడు. రెండేళ్లకు రెగ్యులైజెషన్ అవాల్సింది.. మరో 8 నెలలు ఆలస్యంగా చేశారు. రెవెన్యూ లోటు మొదలైన మన రాష్ట్రంలో 2014లోనే 1 శాతం పీఆర్సీ పెంచి 43 శాతం ఇచ్చిన ఘనత చంద్రబాబుది. టీచర్స్‌కు మాస్టర్ స్కేల్ ఇచ్చి ఉద్యోగులతో సమానంగా చేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌ది. ఉపాధ్యాయులు జాతీ నిర్మాతలను నమ్మి వారి బదిలీలు పారదర్శకంగా జరిగేలా చట్టం తీసుకొచ్చిన చరిత్ర చంద్రబాబుది. జగన్‌రెడ్డికి, వారి పార్టీ నాయ కులకు రోస్టర్ విధానం తెలియక అసత్య ఆరోపణలతో నిరు ద్యోగులతో రాజకీయం చేయాలని చూస్తున్నారు. జీవో నెం.77 చదువుకుని రిజర్వేషన్లు గురించి తెలుసుకుని వైసీపీ నాయకులు మాట్లాడాలని హితవుపలికారు.



### అధికారంలో దోపిడీ..ఇప్పుడు కుట్రలు: ప్రణవ్ గోపాల్

వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అధికా రంలో ఉంటే దోచుకోవడం... ప్రతిపక్షంలో ఉంటే కుట్రలు చేయ డం. ఇదే ఈ గొడ్డలి పార్టీ నైజం. రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పయనిస్తుంటే పెట్టుబడులు రాకుండా, ప్రాజెక్టులు జర గకుండా నిత్యం అవాంతరాలు సృష్టించడమే ఈ 'గొడ్డలి పార్టీ సైంధవుల' ఏకైక లక్ష్యం. ప్రజలు మేల్కొని ఈ సైంధవులకు బుద్ధి చెప్పాలి. రాష్ట్రాన్ని ఈ రాక్షసుల కబంధహస్తాల్లోంచి కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి, అభివృద్ధిని గెలిపించడానికి ప్రజ లంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైంది. నిరుద్యోగుల ద్రోహి జగన్. జాబ్ క్యాలెండర్ అని మోసం చేశారు. లోకేష్ యువగళం పాదయాత్రలో అన్ని వర్గాలు సమస్యలను దగ్గర నుంచి చూశారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. మెగా డీఎస్సీపై జగన్ అసత్య ప్రచారాలకు పూనుకున్నారు. పేపర్ లీక్ అయిందని అవగాహన లేకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు. మెగా డీఎస్సీ పారదర్శకంగా జరిగింది. జగన్‌కు దమ్ముంటే పేపర్ ఎక్కడ లీక్ అయిందో చెప్పాలని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్‌పై గొడ్డలి పార్టీ కుట్ర చేసే ప్రయత్నాలు చేస్తుంది. సోషల్ మీడియా వేదికగా వైసీపీ కుట్రలను నిరుద్యోగులు తిప్పికొట్టాలని ధ్వజమెత్తారు.

### పేపర్ లీక్ అవాస్తవం: ఫిజికల్ సైన్స్ జిల్లా టాపర్

స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ జిల్లా టాపర్ ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో పేపర్ లీకేజీ జరిగిందంటూ వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. లీకేజీ నిజ మైతే కష్టపడి చదివిన తనలాంటి సాధారణ అభ్యర్థికి మొదటి ర్యాంక్ వచ్చేది కాదు. గత ఐదేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న వారే ఇప్పుడు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 2018 డీఎస్సీ లో కేవలం 0.1 మార్కుతో ఉద్యోగం కోల్పోయా. తనలాంటి ఎందరో మెరిట్ అభ్యర్థులు నేడు పారదర్శకమైన విధానం వల్లే ఉద్యోగాలు సాధించగలిగారని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ల ప్రక్రియపై అవగాహన లేని కొందరు నాయకులు నిరు ద్యోగ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకమ్మ కబుర్లు, అవాస్తవ ప్రచారాలను నమ్మి అభ్యర్థులెవరు మోసపోవద్దని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తు న్న ఈ ప్రభుత్వంపై నమ్మకంతో శ్రద్ధగా చదువుకోవాలని ఆయన తోటి నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

### పారదర్శకంగా మెగా డీఎస్సీ: వ్యాయామ ఉపాధ్యాయురాలు

మెగా డీఎస్సీ 2025 అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు (పీఈ టీ) ఒకరు స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఎన్నో అడ్డంకులు సృష్టించినా విద్యాశాఖ రాత్రింబవళ్లు శ్రమించి కేవలం 148 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేసిందని ప్రశంసిం చారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో ఒక గంటకు ముగ్గురు అభ్యర్థుల చొప్పున పిన్ టు పిన్ పరిశీలన జరిగింది. అర్హులైన ప్రతిఒక్కరికీ న్యాయం జరిగింది. కొందరు నాయకులు అవగాహన లేకుండా స్పోర్ట్స్, విమెన్స్ కోటా రిజర్వేషన్లపై 'తాడాట, బాలాట' అంటూ అల్లాటప్పా వ్యాఖ్యలు చేయడం సరికాదు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు దక్కాయి. మెరిట్, సెలెక్షన్ లిస్టులను ప్రభుత్వం బహిరంగంగానే ఉంచింది. గ్రీవెన్స్ ద్వారా దాదాపు 33,830 మందికి స్పష్టమైన సమాధా నాలు ఇచ్చిందని గుర్తుచేశారు. బురదజల్లేందుకే కొందరు యూట్యూబ్, సోషల్ మీడియా వేదికగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, కష్టపడి ఉద్యోగాలు సాధించిన తమ సత్తాను రాబోయే విద్యా సంవత్సర ఫలితాల్లో నిరూపించుకుంటామని సవాల్ విసిరారు.





చైతన్యరథం

# యజ్ఞంలా పింఛన్ల పంపిణీ

## ఉత్తరాంధ్రకు రైల్వేజోన్ ఒక వరం: హోంమంత్రి వంగలపూడి అనిత





పాయకరావుపేట (చైతన్యరథం): పాయకరావుపేట నియోజక వర్గంలో సోమవారం హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటిం చారు. సత్యవరం గ్రామంలో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. సత్యవరంలో గౌరీ పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాంపురం గ్రామంలో బొడ్డపా టి వీరాస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల అకాల వర్షాలకు మరణించిన అరట్లకోట గ్రామానికి చెందిన మృతుల ఎరకయ్య, శంకర్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం నుంచి గ్రామస్థాయి నాయ కుల వరకు పింఛన్ల కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపడుతున్నామని వివరించారు. ఒకటో తేదీ ఆదివారం వస్తే 31వ తేదీన పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక పింఛను ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నిలిచిందని వివరించారు. విశాఖ రైల్వే జోన్‌కు కూడా శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం 50 ఎకరాల స్థలం ఇవ్వకపోవడం వలన, రైల్వేజోన్ ఐదు సంవత్సరాలు ఆలస్యం అయిందని చెప్పారు. ఉత్తరాంధ్రకు రైల్వేజోన్ ఒక వరమని తెలిపారు.

## డీసీ పల్లిలో పింఛన్ల పంపిణీ

### పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): మర్రిపాడు మండలం డీసీ పల్లి గ్రామంలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ జరిగింది. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో పాల్గొన్న మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రమంతా పింఛన్ల పండుగ జరుగుతుందని తెలిపా రు. రాష్ట్రవ్యాప్తంగా 62,47,538 మంది లబ్ధిదారులకు రూ. 2,720 కోట్ల 67 లక్షల విలువైన పింఛన్లను జూన్ 1వ తేదీ నాటికి పంపిణీ చేస్తున్నాం. పేదలకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ప్రతి నెలా రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నారని తెలిపారు.



## రెండువారాలు యోగాంధ్ర కార్యక్రమాలు

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఏర్పాట్లు

- కోటి మందిని భాగస్వామ్యం చేసేందుకు చర్యలు
- ఏపీ యోగా ప్రచార పరిషత్‌కు సీఎం ఆమోదం
- త్వరలో ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో 'యోగాంధ్ర-2026' పేరుతో ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే విశిష్ట నినాదంతో 12వ అంత ర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న వేడుకల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది( రైతులు, మహిళా స్వయం సహాయక బృందాలు, మత్స్య కారులు, గిరిజనులు, వివిధ సాంస్కృతిక కళాకారులు, యువజన సంఘాల సభ్యులు, ఆటో లారీ అసోసియేషన్‌ల సభ్యులు, విద్యార్థినీ విద్యా ర్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు) పౌరులను యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తామన్నారు. 10 లక్షల మంది నిత్య సాధకులను తయారుచేస్తామని వెల్లడించారు. గతేడాది 1.5 లక్షల మంది శిక్షకుల ద్వారా కార్యక్రమాలు జరిపామని, ఈ సంఖ్యకు అదనంగా మరో లక్ష మంది శిక్షకులను జత చేస్తున్నా మని తెలిపారు. ఈసారి కూడా యోగా మరియు ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో రూపొందించిన యోగా వీడియోలను ఉచితంగా ప్రజలకు అందు బాటులోకి తెస్తున్నామని తెలిపారు.

### నిరంతర పర్యవేక్షణ కోసం వార్‌రూం

యోగా దినోత్సవ వేడుకల నిర్వహణపై సచివాలయంలో మంత్రి సత్యకుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య సెక్రటరీ సౌరభ్ గౌర్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఆయుష్ డైరెక్టర్ జి.వీరపాండియన్, యోగా, ప్రకృతి వైద్య సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు పాల్గొన్నారు. సత్యకుమార్ మాట్లాడుతూ యోగాసనాల ప్రాధాన్య తను తెలిపే విధంగా ప్రత్యేకంగా ఏపీ యోగా ప్రచార పరిషత్ ఏర్పాటు కోసం పంపిన ప్రతిపాదనకు సీఎం ఆమోదముద్ర వేశారని వివరించారు. ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థిక శాఖ పరిశీలలో ఉందని చెప్పారు. ఈ పరిషత్ ఏర్పాటకనుగుణంగా 3 ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటవుతాయని తెలిపారు. యోగా సనాల కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిరంతరం కొన సాగేలా ఈ పరిషత్ పర్యవేక్షిస్తుందని చెప్పారు. విద్యా శాఖ మంత్రి లోకేష్ విద్యార్థులకు జరిగే బోధనలో యోగాను అంత ర్భాగంగా చేర్చి ఉత్తర్వులు కూడా ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే యోగాసనాల కార్యక్రమాల నిరంతర పర్య వేక్షణ, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం కోసం మంగళగి రి ఏపీఐఐసీలో ప్రత్యేకంగా వార్ రూంను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు 14 రోజుల పాటు యోగా ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. జూన్ 21న ప్రధాన యోగా దినోత్సవ వేడుకలు రాజధాని అమరా వతిలో కృష్ణానది వంతెనపై జరుగుతాయని వివరించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 28 ప్రత్యేక్ష థీమ్‌లతో కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ప్రతి జిల్లాలో రెండు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో (మొత్తం 56 ప్రాంతాలు) యోగా ప్రదర్శనలు నిర్వహి స్తారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 4 పర్యాటక ప్రదేశాల్లో ప్రతిచోటా కనీసం 500 మందితో ఈ కార్యక్రమాలు వేడుకగా జరుగుతాయి. ఈ నెల 7న యోగా కార్యక్రమాలు ప్రారంభ కార్యక్రమాన్ని సత్యసాయి జిల్లా లేపాక్షిలో నిర్వహించాలని సూత్రప్రాయంగా నిర్ణయించామని ప్రకటించారు. జూన్ 21న జరిగే యోగా వేడుకల ముగింపు కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో భారీఎత్తున నిర్వహిస్తారు. అమరావతి (కృష్ణా నదిపై నిర్మించిన వంతెన)లో 5 వేల మందితో యోగాసనాల కార్యక్రమం జరు గుతుంది. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అదేరోజు అన్ని జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో సుమారు 3 వేల మంది వరకు పాల్గొంటారు. గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని పార్కులు, పాఠశాలలు, క్రీడా ప్రాంగణాల్లో కార్యక్ర మాలు జరుగుతాయి. వీటి అన్నింట్లో కలిపి సుమారు కోటి మంది పాల్గొంటారని వివరించారు.

### జిల్లాల వారీగా ప్రత్యేక థీమ్‌లు(ఇతివృత్తాలు)

డాక్టర్ ఎన్టీఆర్ జిల్లా- పోలీసులు, కోనసీమ - రైతులు, కృష్ణా జిల్లా - ఆటో లారీ అసోసియేషన్లు, తిరుపతి- సెలబ్రిటీలు, విశాఖపట్నం - మాజీ సైనికోద్యోగుల థీమ్‌లతో కార్యక్రమాలు జరుగుతాయి.

### ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో యోగా

గుంటూరు: ఉండవల్లి గుహలు, మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, నంద్యాల: శ్రీశైలం, మహానంది దేవస్థానాల సమీపం, నెల్లూరు: మైపాడు బీచ్, స్వర్ణాల చెరువు దగ్గర కార్యక్రమాలు జరుగుతాయి.

### వివిధ కేటగిరీల్లో 4 స్థాయిల్లో యోగా పోటీలు

గ్రామ/వార్డు స్థాయిలో జూన్ 7 నుంచి 9 వరకు, మండల స్థాయిలో జూన్ 10 నుంచి 12 వరకు, జిల్లా స్థాయిలో జూన్ 14 నుంచి 16 వరకు, రాష్ట్ర స్థాయి గ్రాండ్ ఫినాలే జూన్ 18 నుంచి 20 వరకు విజయవాడలో నిర్వహిస్తారు.

### పోటీలు-విభాగాలు

వ్యక్తిగత విభాగంలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం, బృందం: సింక్రనైజ్డ్ గ్రూపు యోగా, జ్ఞాన ఆధారిత పోటీలు : యోగా క్విజ్, యోగా వ్యాసరచన, యోగా నినాదాల పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్ర, జిల్లా స్థాయి విజేతలకు బహుమతులకు అందచేస్తారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని అమరా వతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే కార్యక్రమానికి ఆహ్వానిస్తారు.

### ఉచితంగా యోగాసనాలు వీడియోలు

ఇంటింటికీ యోగాను చేరువ చేసే కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు 4 కేటగిరిలలో రూపొందిం చిన వీడియోలను ఉచితంగా వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. వివిధ ఆసనాలపై 90, రోగ నివారణ-ప్రత్యేక ఆసనాల వీడియోలు - 21, రోజువారీ సాధన కోసం 7 (ఆసనాలు-ప్రాణాయామం సెట్), యోగాపై సందేహాలను (షార్ట్ వీడియోలు) 50 ప్రశ్నల రూపంలో నివృత్తి చేసేలా వీడియోలను రూపొందించారు. వాట్సప్ నెంబరు: 8142404888 ద్వారా ఎఱ అని టైపు చేస్తే వెంటనే క్యూఆర్ కోడ్ వస్తుంది. దీనిని స్కాన్ చేస్తే గూగుల్ డ్రైవ్ లింక్ వస్తుంది. దాని ద్వారా వీడియోలను ఎప్పు డైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని మంతెన సత్యనారాయణ తెలిపారు.

# పారదర్శకంగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలు

- ఎటువంటి అక్రమాలకు అవకాశం లేదు
- నిబంధనల ప్రకారమే అర్హులకు ఉద్యోగాలు
- ఆరు స్క్రీనింగ్ కమిటీలతో ధ్రువపత్రాల పరిశీలన
- క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

అమరావతి(చైతన్యరథం): డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా నిర్వహించినట్లు క్రీడల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ తెలిపారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో ప్రతి దశను సాంకేతిక ఆధా రిత ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని వివరించారు. అభ్య ర్థులు దరఖాస్తుల నుంచి పోస్టు ఎంపిక వరకు ఎటువంటి వ్యక్తి గత సంప్రదింపులు లేకుండానే ప్రక్రియ పూర్తయిందని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయం ప్రచార విభాగంలో శాప్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భరణితో కలసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వచ్చిన వార్తలు, సందేహాల నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు, అభ్యర్థులకు వాస్తవ పరిస్థితులను స్పష్టంగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**65 క్రీడా విభాగాలకు గుర్తింపు**

2024 నూతన క్రీడా విధానంలో ప్రభుత్వ శాఖలు, పీఎస్ యూలు, స్థానిక సంస్థల్లో క్రీడాకారులకు కల్పిస్తున్న రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడం కీలక నిర్ణయమని పేర్కొన్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో గుర్తించిన 65 క్రీడా విభాగాలు రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా నిర్ణయించినవి కాదు. భారత ప్రభుత్వ సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ 2024 మార్చి 4న జారీ చేసిన అధికారిక మార్గదర్శకాల ప్రకారమే గుర్తించినట్లు తెలిపారు. ఈ క్రీడా విభాగాలను కేటగిరి ఏ, కేటగిరి బీగా విభజించి ప్రాధాన్యత క్రమంలో అభ్యర్థుల ఎంపిక చేపట్టినట్లు వెల్లడించారు.

**డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో 421 పోస్టుల నోటిఫికేషన్**

డీఎస్సీ ద్వారా మొత్తం 16,347 పోస్టులను నోటిఫై చేయగా, అందులో 3 శాతం క్రీడా కోటా కింద 421 పోస్టులను కేటా యించినట్లు తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో 3,600 మంది అభ్యర్థులు మొత్తం 5,326 దరఖాస్తులు సమర్పించగా తుది ఎంపికలో 382 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయని, ఇంకా 39 పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయని వెల్లడించారు. పోస్టులు పూర్తి గా భర్తీ కాకపోవడం అర్హత, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే నిర్వహించబడినట్లు స్పష్టం చేస్తోందని వివరించారు.

**తొలిసారిగా పూర్తిస్థాయి డిజిటల్, ఆన్‌లైన్ విధానం**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామక ప్రక్రియను పూర్తిస్థాయి వెబ్ ఆధారిత ఆన్‌లైన్ విధానంలో నిర్వహించినట్లు తెలిపారు. అభ్య ర్థులు ఓటీపీ ఆధారిత సురక్షిత ధృవీకరణతో తమ వ్యక్తిగత, విద్యార్హతలు, క్రీడా వివరాలను స్వయంగా పోర్టల్‌లో నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. అభ్యర్థుల అర్హతలకు అనుగుణంగా పోస్టులు ఆటోమేటిక్‌గా ప్రదర్శించబడే విధంగా వ్యవస్థను రూపొందించడం ద్వారా మానవ జోక్యానికి అవకాశం లేకుండా పారదర్శకతను నిర్ధారించామని తెలిపారు. జిల్లా, పోస్టుల వారీగా ఖాళీల వివరాలను పోర్టల్‌లో అందుబాటులో ఉంచి అభ్యర్థులు స్వయంగా పోస్టులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు, దరఖాస్తు వివరాల




డౌన్‌లోడ్, ప్రింట్ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అభ్యర్థులు సమర్పించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయించగా, సంబంధిత సంఘాలు, ఫెడరేషన్లు, యూనివర్సిటీలు, ఇతర అధి కార సంస్థల ద్వారా వాటి నిజానిజాలను నిర్ధారించిన అనంతరమే తాత్కాలిక ప్రాధాన్యత జాబితాను రూపొందించినట్లు వెల్లడిం చారు. అదేవిధంగా, డీఎస్సీకి నిర్దేశించిన విద్యార్హతల విషయంలో ఎటువంటి సడలింపులు ఇవ్వలేదని స్పష్టం చేశారు.

**పారదర్శకంగా ధ్రువపత్రాల పరిశీలన**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలలో ధ్రువపత్రాల పరిశీల నను పూర్తిస్థాయి పారదర్శక విధానంలో నిర్వహించినట్లు తెలిపా రు. జీవో 4 ప్రకారం శాప్ ఆరు స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసి అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన క్రీడా ధ్రువపత్రా లను పరిశీలించినట్లు వెల్లడించారు. అనంతరం 2025 ఆగస్టు 2, 3 తేదీల్లో విజయవాడ ఐజీఎంసీ స్టేడియంలో ఒరిజినల్ ధ్రువపత్రాల భౌతిక పరిశీలన నిర్వహించామని తెలిపారు. తదు పరి సంబంధిత క్రీడా ఫెడరేషన్లు, రాష్ట్ర క్రీడా సంఘాలు, యూని వర్సిటీల ద్వారా ధ్రువపత్రాల నిజానిజాలను నిర్ధారించామని చెప్పారు. అదేవిధంగా విద్యాశాఖ తరపున 15 మంది అధికారు లను నియమించి అభ్యర్థుల విద్యార్హతల ధ్రువపత్రాలను కూడా పరిశీలించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు అప్‌లోడ్ చేసిన ధ్రువ పత్రాలు, సంబంధిత సంస్థల నుంచి పొందిన ధృవీకరణల ఆధా రంగానే తాత్కాలిక ప్రాధాన్యత జాబితాను రూపొందించి 2025 ఆగస్టు 8 నుంచి 14 వరకు శాప్ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించిన అనంతరం తుది ప్రాధాన్యత జాబి తాను సిద్ధం చేసి రాష్ట్రస్థాయి ప్రభుత్వ కమిటీ 2025 ఆగస్టు 20న ఆమోదం తెలిపిందన్నారు. అనంతరం ఆ జాబితాను 421 స్పోర్ట్స్ కోటా పోస్టుల భర్తీ కోసం 2025 ఆగస్టు 21న విద్యాశాఖకు పంపించినట్లు వెల్లడించారు. దరఖాస్తుల సమర్పణ నుంచి ధ్రువ పత్రాల అప్‌లోడ్, పరిశీలన, ధృవీకరణ, ప్రాధాన్యత జాబితా తయారీ వరకు మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో నిర్వ హించడం ద్వారా పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను నిర్ధారించడంతో పాటు బాహ్య జోక్యం, అక్రమాలకు అవకాశాన్ని పూర్తిగా నిరోధించినట్లు తెలిపారు.

**స్పోర్ట్స్ ధ్రువపత్రాల జారీ బాధ్యత ప్రభుత్వానికి కాదు**

క్రీడా ధ్రువపత్రాలను ప్రభుత్వం, శాప్ అధికారులు, ఇతర ప్రభుత్వ సిబ్బంది జారీ చేయరని స్పష్టం చేశారు. క్రీడా సంఘా లు, ఫెడరేషన్లు, యూనివర్సిటీలు మాత్రమే ధ్రువపత్రాలు జారీ చేస్తాయని వివరించారు. ఇది 2011 నుంచే దేశవ్యాప్తంగా అమలులో ఉన్న ఎన్ఎస్‌డీసీ మార్గదర్శకాల ప్రకారమే కొనసా గుతోందని తెలిపారు. అయితే ధ్రువపత్రాల నిజానిజాలను నిర్ధారించడం మాత్రం ప్రభుత్వ బాధ్యతగా భావించి బహుళ స్థాయిలో పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు.

**బహుస్థాయి ధ్రువీకరణ వ్యవస్థ**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఎంపికల్లో స్క్రూటినీ కమిటీలు, స్క్రీనింగ్ కమిటీ, రాష్ట్రస్థాయి ఉన్నత కమిటీ ద్వారా దశలవారీగా అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు తెలిపారు. సంబంధిత క్రీడా సంఘాలు, ఫెడరేషన్లు, యూనివర్సిటీలకు అధికారికంగా లేఖలు రాసి ధ్రువపత్రాల నిజానిజాలను నిర్ధారించామని, రికార్డులు లేవని సమాధానం వచ్చిన ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోలేదని స్పష్టం చేశారు.

**అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక అవకాశం**

తాత్కాలిక జాబితాను ఆన్‌లైన్‌లో ప్రచురించి అభ్యంతరాలు స్వీకరించినట్లు తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తుది జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. తరువాత రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదంతో జాబితాను విద్యాశాఖకు పంపగా, స్థానికత, రోస్టర్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం తుది ఎంపిక జాబితా విడుదలైనట్లు తెలిపారు.

**హైకోర్టులో 69 కేసులు- ప్రభుత్వ విధానానికే మద్దతు**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై ఇప్పటివరకు 69 కేసులు హైకోర్టులో దాఖలయ్యాయని తెలిపారు. ఇప్పటికే విచారణ పూర్త యిన మూడు కేసుల్లో ప్రభుత్వ కమిటీలు తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన విధానం సరైనవేనని హైకోర్టు స్పష్టం చేసినట్లు వెల్లడించారు. మిగిలిన కేసులపై కూడా న్యాయస్థానం ఇచ్చే ఆదే శాలను ప్రభుత్వం గౌరవంతో అమలు చేస్తుందని పేర్కొన్నారు.

**తప్పుడు ధ్రువపత్రాలపై కఠిన చర్యలు**

తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినట్లు ఎప్పుడైనా నిర్ధారణ అయితే సంబంధిత అభ్యర్థిపై మాత్రమే కాకుండా ఆ ధ్రువపత్రం జారీ చేసిన సంఘం లేదా ఫెడరేషన్‌పై కూడా చట్టపరమైన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత సంఘాల గుర్తింపును కూడా రద్దు చేసే అవకాశం ఉందని తెలిపారు.

**డబ్బులు వసూలు సమాచారంపై వెంటనే కేసు**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆడియో సందేశాలు వెలుగులోకి వచ్చిన వెంటనే క్రీడల శాఖ స్వయంగా స్పందించి 2025 జూలై 28న పల్లెకోన పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో బొంత రోశయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఆ వ్యక్తి శాప్ ఉద్యోగి కాదని, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కూడా కాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎవరూ మధ్యవర్తులను నమ్మవద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అప్పుడే ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

**పూర్తిస్థాయి పారదర్శకతతోనే ఎంపికలు**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఎంపికల మొత్తం ప్రక్రియను ఎటువంటి రాజకీయ జోక్యం, మధ్యవర్తుల ప్రమేయం, బాహ్య ప్రభావం లేకుండా పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించినట్లు స్పష్టం చేశారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాలు, రాష్ట్ర క్రీడా విధానం, క్రీడా ధ్రువపత్రాలు, ప్రాధాన్యత క్రమం, అర్హతలు వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంత రమే 382 మంది అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసినట్లు స్పష్టం చేశారు.

## బొబ్బిలి ఐటీఐకి కేంద్రం ప్రత్యేక గుర్తింపు

**పీఎం సేతు పథకానికి ఎంపిక**




బొబ్బిలి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సేతు పథకానికి బొబ్బిలి ప్రభుత్వ ఐటీఐ ఎంపికైంది. దీంతో ఇక్కడ విద్యార్థులకు మెరుగైన సాంకేతిక విద్య అందించేందుకు మార్గం సుగమమైంది. దేశంలో పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన యువతను తయారుచేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ ఐటీఐల ఆభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందు లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని 83 ప్రభుత్వ ఐటీఐలను పీఎం సేతు పథకానికి ఎంపిక చేయగా అందులో బొబ్బిలికి చోటు దక్కింది. ఈ పథకం ద్వారా ఐటీఐలో నూతన భవనాల నిర్మాణం, ఆధునిక ల్యాబ్‌లు, సాంకేతిక పరికరాలు, మెరుగైన వసతులు ఏర్పాటుకానున్నాయి. అలాగే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త ట్రేడ్లు, కోర్సులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో గ్రామీణ ప్రాంతా లకు చెందిన విద్యార్థులు అత్యధునిక సాంకేతిక శిక్షణ పొందే అవకాశాలు అధికంగా ఉన్నాయి. స్థానిక ఐటీఐని పీఎం సేతు పథకంలో చేర్చినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీలో సినిమా షూటింగ్స్ చేయండి

- త్వరితగతిన సింగిల్ విండో అనుమతులు ఇస్తాం
- రికార్డింగ్, డబ్బింగ్ థియేటర్లకు అండగా ఉంటాం
- పెద్ది ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మంత్రి కందుల దుర్గేష్





విజయవాడ (చైతన్యరథం): ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడి యంలో మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ తేజ్ నటించిన 'పెద్ది' ప్రి-రిలీజ్ ఈవెంట్ సోమవారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ చిత్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దిలో రామ్‌చరణ్ నటన ఒక దృశ్య కావ్యం. ఇలాంటి ఒక రస్టిక్, పీరియాడిక్ ఫిల్మ్‌లో నటించడం అంత సామాన్యమైన విషయం కాదు. దీని వెనుక చరణ్ కఠోర దీక్ష, శ్రమ, అంకితభావం స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, జాన్వీ కపూర్‌ల జంట తెరపై చూడముచ్చటగా ఉంది. ఈ జోడీ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని ఉత్సాహపరిచారు. ఇలాంటి పెద్ద సినిమాలు ఆడితే వందలాది సినీ కార్మికుల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో షూటింగ్‌లు జరుపుకోవాలి.. డబ్బింగ్, రికార్డింగ్, రీ-రికార్డింగ్ థియేటర్ల వంటి మౌలికవసతులను ఇక్కడ ఏర్పాటు చేయాలని పరిశ్రమ వర్గాలను ఆహ్వానించారు. ప్రభుత్వం తరపున 'సింగిల్ విండో' పద్ధతి ద్వారా అన్ని అనుమ తులు వేగంగా ఇస్తామని ప్రకటించారు.

# సామాజిక పెన్షన్‌ల పంపిణీలో ఎంపీ కలిశెట్టి

● ఎచ్చెర్లలో నేరుగా లబ్ధిదారులకు అందజేత



ఎచ్చెర్ల (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, వితంతువులు, వ్యాధిగ్రస్తులకు తదితర బలహీనవర్గాల వారికి గౌరవంగా ఆర్థిక భద్రత కల్పించే విధంగా మన కూటమి ప్రభుత్వం ప్రతినెల అర్హులైన పెన్షన్ దారులందరికీ రూ.4000 నుండి రూ.15000 వరుకు ఇచ్చి గౌరవిస్తుందని, అందులో భాగంగా లబ్ధిదారుల సంతోషాల కొరకై ప్రతినెలా ఒకటవ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం కూటమి ప్రభుత్వం అందజేస్తుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షణీయమని తెలిపారు. సోమవారం పేదల సేవలో సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి పాల్గొని లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 63 లక్షల మందికి పైగా పెన్షన్‌దారులకు ప్రతి నెల ఒకటో తేదీన రూ.2700 కోట్ల నుండి రూ.2,800 కోట్ల వరకు కూటమి ప్రభుత్వం వెచ్చిస్తుందని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.

# గిరిజన పల్లెల్లో పెన్షన్ల పండుగ

●టీడీపీలోకి 100 కుటుంబాల భారీ చేరిక

●లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు అందజేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

●ప్రజా సమస్యల పరిష్కారానికి హామీ.. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం



పాచిపెంట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల ఆకర్షితులై పాచిపెంట మండలం మోసూరు పంచాయతీ గంగన్నదొరకొనవలస గ్రామంలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. సోమవారం గ్రామంలో పర్యటించిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణ అర్హులైన గిరిజన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. మంత్రి పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ నిబద్ధతపై పూర్తి విశ్వాసంతో గ్రామానికి చెందిన సుమారు 100 గిరిజన కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరి తమ మద్దతును ప్రకటించాయి. పార్టీలో చేరిన వారికి మంత్రి సాదరంగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామ ప్రజలతో మమేకమై వారి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా, సమస్యల త్వరితగతిన పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గిరిజన ప్రాంతాల సమగ్ర వృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావడానికి, ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమం : మద్దిపాటి



గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం, తెలికిచెర్ల గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేరవేస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రామికులకు మంత్రి నిమ్మల రామానాయుడు మజ్జిగ పంపిణీ



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు మండలంలోని వేలివెల గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులకు మంత్రి నిమ్మల రామానాయుడు మజ్జిగను అందజేశారు. పంట బోదుల్లోకి దిగి అందులో పనిచేస్తున్న శ్రామికులకు స్వయంగా అందజేశారు. వేసవి మండుటెండలో పనిచేస్తున్న వారికి ప్రతిరోజు మజ్జిగను దాతలు సహకారంతో టీడీపీ శ్రేణులు అందజేయాలని మంత్రి నిమ్మల ఇచ్చిన పిలుపుతో గ్రామ గ్రామాన ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతి ఒక్కరితో మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ మీకు ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్వచ్ఛమైన పల్లెల్లో మంచి మనసుతో మెలిగే ప్రజలంటే తనకు మమకారం అని, ఆ ఉద్దేశంతోనే గత ఏడాది వేసవిలో మజ్జిగను అందజేయడంతో శ్రామికులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని, దీంతో ఈ ఏడాది కూడా కొనసాగేలాగా పిలుపునిచ్చానన్నారు. ఉపాధి శ్రామికులకు మజ్జిగ నా అందజేయడం తనకు ఎంతో సంతృప్తి, ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు.

# ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



పాయకరావుపేట (చైతన్యరథం): దేశంలోనే అత్యధికంగా పేద లబ్దిదారులకు పింఛన్లుస్తున్నది ఏపీలోని కూటమి ప్రభుత్వమేనని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో సోమవారం హోం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామాల్లో సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ప్రతినెలా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు మంత్రి వివరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సమస్యలు, ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నేతలు గెడ్డం బుజ్జి, కంకిపాటి వెంకటేశ్వరరావు, చించెలుపు పద్దు, యాళ్ల వరహాల బాబు, వడ్డాది వాసు, బొలిశెట్టి నాగేశ్వరావు, గూటూరు శ్రీనివాసరావు, కేరి పాల్గొన్నారు.

# బెదిరింపులు, కుట్రలే వైసీపీ నేతల అసలైన నైజం : బడేటి



ఏలూరు (చైతన్యరథం): బెదిరింపులు, కుట్రలే వైసీపీ నేతల అసలైన నైజమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మండిపడ్డారు. ఇటీవలె వైసిపి నెలకొల్పిన విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనలపై స్పందిస్తూ ఆ పార్టీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖడించారు. అవి పూర్తిగా అసంబద్ధమని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఏలూరులో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి 2029లో తాము అధికారంలోకి వచ్చాకా విగ్రహాలే లేకుండా చేస్తామంటూ వైసిపి నాయకులు చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. వైసిపి అధికారంలోకి వస్తే విగ్రహాలే లేకుండా చేస్తారో, మనుషుల్ని సైతం లేకుండా చేస్తారోనంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసలు 2029 వరకూ వైసిపి మనుగడలో ఉంటుందా అని ఆయన సందేహం లేవనెత్తారు. దేశంలోనే అత్యధిక కేసులున్న రాజకీయ నాయకుడు ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి అంటూ ఎద్దేవా చేసిన ఎమ్మెల్యే చంటి,,, ప్రజా ప్రశాంతతను భగ్నం చేయాలనుకునే కుట్రలకు, బెదిరింపులకు కూటమి ప్రభుత్వం తలొగ్గేదే లేదంటూ స్పష్టం చేశారు.

# బలహీన వర్గాల అవసరాలకే ప్రాధాన్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను తిరిగి ప్రజల సేవకే వినియోగించే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. రూ.23 లక్షల వ్యయంతో 4వ డివిజన్ రాజేంద్రనగర్‌లో ఆధునీకరించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆయన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, తణుకు పరిశీలకులు నక్కా చిట్టిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యబాబు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్ తదితర టీడీపీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కమ్యూనిటీ హాల్స్‌ను సచివాలయాలుగా మార్చడం వల్ల బలహీన వర్గాల ప్రజలు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశాలు కోల్పోయారన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం వెనుక ప్రధాన ఉద్దేశ్యం పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో కార్యక్రమాలు నిర్వహించుకునే వేదిక కల్పించడమేనని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సచివాలయాలకు ప్రత్యామ్నాయ భవనాలను గుర్తించి, కమ్యూనిటీ హాల్స్‌ను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ కమ్యూనిటీ హాల్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు వివాహాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. పెళ్లి కొడుకు, పెళ్లికూతురు కోసం ప్రత్యేక గదులను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల సందర్భంగా భోజనాల ఏర్పాటుకు అనువైన సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం): అర్హులైన ప్రతి ఒక్కరికి కూటమి ప్రభుత్వంలో పింఛను అందజేస్తున్నామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం కే. గోపాలపురం ఎన్టీ.రాజాపురం గ్రామాల్లో పింఛను పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుని నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనన్నారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కందుల చిట్టిబాబు, గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు కంటిపూడి సత్యనారాయణ, జగ్గంపేట మండల అధ్యక్షుడు జీను మణిబాబు, బాబి తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే బూర్ల



ప్రత్తిపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంను వట్టిచెరుకూరు మండలం, యామర్రు గ్రామంలోని లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అందజేశారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో పెన్షన్ పథకాలకు పునాది వేసిన నందమూరి తారక రామారావు విగ్రహానికి, నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు చేరేలా చర్యలు చేపడుతోంది. పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆర్థికంగా కొంత భరోసా పొందుతూ గౌరవప్రదమైన జీవితం గడపడానికి అవకాశం కలుగుతుందని, ప్రతి నెలా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి గడపకు పెన్షన్: ఎంపీ కేశినేని శివనాథ్

**● “టిడ్కో ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం”**



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్‌లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీ శివనాథ్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయని, ప్రతి అర్హుడికి గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. “పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, మన పెద్దల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న గౌరవానికి ప్రతీక అని ఆయన తెలిపారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్లు అందజేస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతున్నామన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది” అని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63 నుంచి 64 లక్షల మంది వరకు ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పొందుతున్నారని, ఇందుకోసం ప్రభుత్వం నెలకు సుమారు రూ.2,700 కోట్లకు పైగా వ్యయం చేస్తోందని తెలిపారు. ఏడాదికి ఈ వ్యయం దాదాపు రూ.33,000 కోట్లకు చేరుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎటువంటి రాజీ పడకుండా ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయడానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం రూ.273.79 కోట్ల విడుదలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసిందని చెప్పారు. టిడ్కో గృహ సముదాయాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి వంటి సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగపడనున్నాయని వివరించారు”. అని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.

# బొల్లా బ్రహ్మనాయుడు భూ కబ్జాలపై వినుకొండ టీడీపీ నేతల ధ్వజం




వినుకొండ (చైతన్యరథం): వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గండిపేట భూ కబ్జా వ్యవహారంపై టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వినుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో న్యాయ విభాగ సంఘ నాయకులు సైదారావు, రామకోటేశ్వరరావు, సిద్ధయ్య, తిరుపతి రావు మరియు టీడీపీ టౌన్ అధ్యక్షుడు బొంకూరి రోశయ్యలు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రూ.1,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని నొక్కేయడానికి నకిలీ జీవోలు, నకిలీ పత్రాలు సృష్టించిన బొల్లా బ్రహ్మనాయుడు ఒక ఘరానా మోసగాడని దుయ్యబట్టారు. ఏ తప్పు చేయకపోతే ఆయన ఎందుకు పరారయ్యారని ప్రశ్నించిన నేతలు, ఆయన అక్రమాలను వెనకేసుకురావడం వైసిపి నాయకులకు సిగ్గుచేటని మండిపడ్డారు.

**తెర వెనుక కింగ్ పిన్ బ్రహ్మనాయుడే!**

భూమి కొనుగోలు అగ్రిమెంట్‌లో బ్రహ్మనాయుడు పేరు లేనంత మాత్రాన ఆయనకు సంబంధం లేదనడం హాస్యాస్పదమని టీడీపీ నేతలు కొట్టిపారేశారు. ఏ దొంగ అయినా పెద్ద స్కామ్‌లలో తన పేరు నేరుగా డాక్యుమెంట్లపై పెట్టుకోడని ఎద్దేవా చేశారు. తన సొంత బంధువు బొల్లా రమేష్‌ను ముందు పెట్టి, తెర వెనుక వందల కోట్ల రూపాయల డీల్ నడిపించింది మాజీ ఎమ్మెల్యేనేనని, ఇందుకు పోలీసుల విచారణే సాక్ష్యమని పేర్కొన్నారు.

**నకిలీ జీవోల సృష్టి - మాఫియా స్టైల్ దోపిడీ**

ఐఏఎస్ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి, కలెక్టర్, సీసీఎల్ఏ, హైడ్రా కార్యాలయాల పేర్లతో నకిలీ క్లియరెన్సులు, నకిలీ జీవోలు సృష్టించడం అత్యంత ప్రమాదకరమైన నేరమని నేతలు ధ్వజమెత్తారు. ఫోర్జరీ జీవోల కోసం రూ.4 కోట్లు, లాయర్ బృందానికి మరో రూ.4 కోట్లు ఇచ్చినట్లు పోలీసులు చెబుతున్న వివరాలు చూస్తే ఇది ఎంత పెద్ద మాఫియా స్టైల్ దోపిడీయో అర్థమవుతోందన్నారు.

# ప్రజా సంక్షేమాభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**●గుమ్మిలేరులో ఎంపీ హరీష్ మాధుర్‌తో కలిసి పింఛన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం): ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు పేర్కొన్నారు. సోమవారం ఆలమూరు మండలం గుమ్మిలేరులో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారిరువురు కలిసి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే 41,656 మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.30కోట్ల రూపాయలు (18,30,88000) పంపిణీ జరుగుతుందన్నారు.పింఛన్ల పంపిణీతో పేదల జీవితాలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు.

**జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్టు రద్దు చేయాలని కోరాం..**

జొన్నాడ ఫ్లైఓవర్ పనులు ఆలస్యం కావడం తీవ్ర బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పనుల జాప్యంపై అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ జొన్నాడ ఫ్లైఓవర్ పనుల గురించి ఆర్.అండ్.బి ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు, జాతీయ రహదారి ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ కాంట్రాక్ట్ పనులను రద్దుచేసి, కొత్త టెండర్లు పిలిచి పనులు అప్పగించాలని కోరామన్నారు. ఈ ప్రతిపాదనలన్నీ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. తక్షణమే సర్వీస్ రోడ్లను మంజూరు చేసి,వెంటనే నిర్మించాల్సిందిగా కోరామన్నారు. త్వరలోనే ఈ పనులన్నీ ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. రావులపాలెంలో ఆక్రమణల తొలగింపు తర్వాత సర్వీస్ రోడ్లు, డ్రైన్లు నిర్మాణం చేయాలని కోరామన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



కాకినాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు రాజ్యసభ సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేషన్ పరిధిలో ఒకటవ డివిజన్ రమణయ్యపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేసి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పారదర్శకంగా అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. లబ్ధిదారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పేరాపత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి – సత్యనారాయణమూర్తి దంపతులు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్ 100 రోజుల కార్యక్రమం



పెదకూరపాడు (చైతన్యరథం): 92వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని అచ్చంపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు లింక్ రోడ్లు,సీసీ రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ఇప్పటికే 60శాతం రోడ్లను నిర్మించామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని ముఖ్యమంత్రికి వివరిస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో అవసరమైన నిధులను తెచ్చి మౌలిక వసతుల కల్పనకు  కృషి చేస్తామన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు అచ్చంపేట మండలంలో 35.99 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామంలో వీధి లైట్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మండల, గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

## ● నియోజకవర్గంలో రూ.13వేల కోట్ల పెట్టుబడులు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కొవూరు (చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. సోమవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి పైపైన్ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహానాడులో ప్రకటించిన 33శాతం రిజర్వేషన్తో మహిళలకు అత్యున్నత ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో కోవూరు నియోజకవర్గానికి రూ.13 వేల కోట్ల పెట్టుబడులతో భారీ పరిశ్రమలు రాబోతున్నాయని తెలిపారు. దీనివల్ల స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నిరుద్యోగ నివారణకు ఇప్పటికే 16 వేల పోస్టులతో 'మెగా డీఎస్సీ' ప్రకటించామని చెప్పారు. కాగా, ఇళ్ల స్థలాల కోసం స్థానికులు సమర్పించిన అర్జీలపై ఎమ్మెల్యే తక్షణమే స్పందిస్తూ.. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని అక్కడికక్కడే తహసీల్దార్కు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, రెవెన్యూ అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ త్వరలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు : ఆర్టీసీ జోనల్ చైర్మన్

గార్లదిన్నె (చైతన్యరథం): అర్హులందరికీ త్వరలోనే ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పింఛన్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు తెలిపారు. అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, గార్లదిన్నె మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ మొండిమడుగు కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు పాండుతో పాటు టిడిపి నాయకులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు లబ్ధిదారులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక భద్రత పథకాల అమలులో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలు, వృద్ధులు, వికలాంగులు మరియు అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు గారు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమాన్ని అర్హుల ఇంటి ముంగిటకు తీసుకువెళ్తోందని తెలిపారు. ఇప్పటికే వేలాది మందికి ఎన్టీఆర్ భరోసా ద్వారా ఆర్థిక అండ అందుతోందని, ఇంకా అర్హత కలిగి పింఛన్ కోసం ఎదురుచూస్తున్న వారికి కూడా అతి త్వరలోనే, వచ్చే నెల నుంచి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులెవ్వరూ పథకాల నుంచి దూరం కాకుండా చూడటమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు (చైతన్యరథం): నియోజకవర్గం రాచర్ల పట్టణంలో రాములవారి వీధి నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా "ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నెలలో ఒకటో తారీకుని ఖచ్చితంగా ప్రతి ఇంటికి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని నేడు రాచర్ల పంచాయతీలో మొత్తం 627 పెన్షన్లకు 28,12,500 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు కానీ ప్రభుత్వ ఉద్యోగస్తులకు కానీ నెలకు జీతము సరిగా ఇచ్చే వారు కాదని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి మరియు పెన్షన్దారులకు ఒకటవ తారీకు ఉదయాన్నే వారి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఇది కూటమి ప్రభుత్వం పేద ప్రజల పట్ల ఉన్న శ్రద్ధ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిద్దలూరు నియోజకవర్గానికి 38,454 పింఛన్లకు గాను 17, 21, 55,000 వేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒక సంవత్సరానికి 33,000 వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టి పెన్షన్ ఇవ్వడం ఒక్క మన ఆంధ్రప్రదేశ్లో మాత్రమే కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్క పేద ప్రజలకి అందించడం జరిగిందని గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని కానీ నేడు కూటమి ప్రభుత్వం వాటన్నిటినీ అధిగమించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తున్నారని అభివృద్ధిలో ముందుకు పోతుందని తెలిపారు.

# ప్రజల బాగోగులే ప్రాధాన్యం... ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటాం

## ●పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా




తోట్లవల్లూరు (చైతన్యరథం): ప్రజల బాగోగులే మాకు ప్రాధాన్యమని.. వారికి ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించడమే మా ధ్యేయమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకుని గత ఏడాది డిసెంబర్ 14వ తేదీన ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో కంటి పరీక్షలు జరిపి కళ్ళజోళ్ళు అవసరమైన 150 మందికి సోమవారం ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదగా కళ్ళజోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం.. గ్రామాల అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలని సంకల్పంతోనే అందరం కలిసి ముందుకు వెళ్తున్నాం అన్నారు. జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవలు అందిస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు అన్నారు. ఇటువంటి నాయకులు తెలుగుదేశం పార్టీలో ఉండటం వరం అన్నారు. అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఎమ్మెల్యే కుమార్ రాజా, ఇతర మంత్రుల సహకారంతో జిల్లాలో అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా కళ్ళజోళ్లను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదగా స్థానిక పేషెంట్లకు అందజేశారు.

# పేదల సేవలో ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య

## ●లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ



చీరాల (చైతన్యరథం): ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల మొదటి తేదినే సామాజి పంపిణీ చేపట్టి ప్రతి ఇంట్లో చిరునవ్వులు పూస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య వ్యాఖ్యానించారు. సోమవారం పేదల సేవలో భాగంగా చీరాల మున్సిపాలిటీ 32వ వార్డు, చీరాల మండలం బుర్లవారిపాలెం నందు పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం ఎం.ఎం. కొండయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారంతో చీరాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా మన నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాంతాలను అభివృద్ధి ప్రాంతాలుగా మార్చుకునేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ఇస్తుందని, నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళు తున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, ఇంటింటికి కులాయి ఏర్పాటు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కృషి జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో కూడా గ్రామ గ్రామాన అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే : ధర్మవరం సుబ్బారావు



నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్లో పింఛన్లను రూ.4 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల హామీ మేరకు సూపర్ సిక్స్లో భాగంగా పింఛన్లను రూ.4వేలకు పెంచారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నగదు అందిస్తూ వృద్ధులకు సీఎం చంద్రబాబునాయుడు తోడుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని 47,48 డివిజన్ల క్లస్టర్ నెం.11లో టీడీపీ నాయకుడు గణేష్ కుమార్ తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 64 లక్షల మందికిపైగా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఏపీ బడ్జెట్ అనుకూలించకపోయినా ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్ను రూ.4 వేలు చేశారని ప్రశంసించారు. అలాగే వికలాంగులకు రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వీఆర్వో ప్రశాంతి, సెక్రటరీ హజరతమ్మ, ఉపాధ్యక్షులు మదనంబేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, పాలూరు విమల, కూకట్లపల్లి వరలక్ష్మి, జిల్లెల లక్ష్మీదేవి, పి.కావలి అలేఖ్య, కలవకుంట సుధ, కంచి కృష్ణ, సునీల్ సింగ్ గౌడ్, షేక్ ఫయాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరులో రావూరు పంచాయతీలో పింఛన్లు పంపిణీ

నెల్లూరు (చైతన్యరథం): రాపూరు మేజర్ పంచాయతీలోని సైదాదుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాపూరు మండల అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి, స్వయంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్ను అశోక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర భవిష్యత్తు ఎలా మారుతుందో చెప్పడానికి చంద్రబాబు నాయుడు నిదర్శనం అన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పథంలోకి తెచ్చేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావాలన్నా, అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించాలన్నా... పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీరివ్వాలన్నా, అది కేవలం అనుభవజ్ఞుడైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు వల్లనే సాధ్యమవుతుందని చెప్పారు. ఆయన చేతులు బలోపేతం అయితేనే మన పిల్లల భవిష్యత్తు,మన రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని, రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని చెప్పారు. కులమతాలకు,రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ అభివృద్ధి యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్దాం అని, చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని, కూటమి ప్రభుత్వాన్ని మరింత బలపరుద్దాం అని పిలుపునిచ్చారు.

## ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కండి.. త్వరలోనే విత్తన పంపిణీ

- రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- సనపలో పింఛన్ల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం
- రూ.82లక్షలతో గోదాం, రూ.80లక్షలతో నిర్మించిన సి.సి రోడ్లు ప్రారంభం
- 23నెలల్లో చేసిన అభివృద్ధిని గుర్తించాలన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు (చైతన్యరథం): జిల్లాలో వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులంతా ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలని.. త్వరలోనే ప్రభుత్వం విత్తన పంపిణీ చేస్తుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లు అందజేశారు. స్థానిక టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఎమ్మెల్యే సునీతకు ఆహ్వానం పలికారు. పింఛన్లు ఇచ్చేందుకు ఎవరైనా డబ్బు అడుగుతున్నారా.. లేదా ఇబ్బంది పెడుతున్నారా వంటి అంశాల గురించి ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ పింఛన్లు పంపిణీ చాలా బాగా జరుగుతోందన్నారు. ఆ తర్వాత ఆమె గ్రామంలో రూ. 82లక్షలతో నిర్మించిన ప్రభుత్వ బహుళ ప్రయోజన గోదాంని ప్రారంభించారు. అలాగే రూ. 80లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన 12సి.సి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రోడ్ల ప్రారంభంపై గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేశారు. ఇటు గోదాం ప్రారంభంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ 23 నెలల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సీసీరోడ్లు, బీటీ రోడ్లు వేశామన్నారు. గ్రామంలో ఎక్కడ సమస్య ఉందని తెలిసినా వెంటనే నిధులు తీసుకొచ్చి పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచామన్నారు. ఈరోజు ఎక్కడ చూసినా పింఛన్లు అందుకునే లబ్ధిదారుల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. 1వ తేదిన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం ఇది అన్నారు. మంత్రి నారా లోకేష్ మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఎక్కువగా అవకాశాలు వస్తాయన్నారు. మరోవైపు గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోగా.. ఉన్న వాటిని రద్దు చేశారన్నారు. నిర్మాణాలను కూడా ఎక్కడికక్కడ ఆపేశారన్నారు. కూటమి వచ్చాక ఆ నిర్మాణాలన్నీ మళ్లీ ప్రారంభమయ్యాయన్నారు. ప్రస్తుతం ఈ గోదాం నిర్మాణం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతులు పండించిన పంటలను ఇక్కడ నిల్వ చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతులంతా సాగుకు సిద్ధం కావాలన్నారు. త్వరలోనే సబ్సిడీపై వేరుసెనగ, కంది, ఆముదం ఇతర విత్తనాలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రైతులు పంటలు సాగులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## దేశంలోనే పేదలకు అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ

- భారీ పరిశ్రమల రాకతో పుట్టపర్తి అభివృద్ధికి గేమ్ ఛేంజర్



కొత్తచెరువు (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ ఉద్యోగుల కంటే ముందుగానే ప్రతి నెల 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేస్తోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువులో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. పేదల సంక్షేమం, అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి భారీ పరిశ్రమలు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని తెలిపారు. రూ. 1.51 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని, వీటి ద్వారా వేలాది మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ఈ పరిశ్రమలు దోహదపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ సాలెక్కగారి వాణి శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, టీడీపీ కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



గుంతకల్ (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్ పట్టణం నాల్గవ వార్డు అంబేద్కర్ నగర్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి నాలుగో వార్డ్‌లో ఇంటింటికి తిరిగి అవతాతలకు పెన్షన్ డబ్బులు స్వయంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... అవ్వ తాతలకు ఇంటి పెద్ద కొడుకుగా ఉండి వారికి సహాయపడాలనే ఉద్దేశంతోనే 3000 ఉన్న పెన్షన్ 4000కు పెంచి వారికి అండగా నారా చంద్రబాబునాయుడు ఉంటున్నారు అని తెలిపారు. అలాగే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ మరియు మంచానికి పరిమితమైన వారికి 15 వేల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. 4000 రూపాయలు పెన్షన్ ఇస్తున్న రాష్ట్రము కేవలం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వలేదని అది కేవలం మన ఎన్డీఏ కూటమిపాలనలో మాత్రమే సాధ్యమైందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలియజేశారు.

## మెగా డీఎస్సీ విషయంలో జగన్ బ్యాచ్ తప్పుడు ప్రచారం

- అనంతపురంలో జగన్ దిష్టిబొమ్మను దహనం...



అనంతపురం (చైతన్యరథం): మెగా డీఎస్సీ విషయంలో జగన్ బ్యాచ్ తప్పుడు ప్రచారం చేస్తోందని, మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర చైర్మన్ గడుపూటి నారాయణస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నిజం చేస్తూ మెగా డీఎస్సీ ప్రకటిస్తే... దానిని జీర్ణించుకోలేక వైఎస్ జగన్ మరియు ఆయన బ్యాచ్ చేస్తున్న అసత్య ఆరోపణలపై అనంతపురం జిల్లా విద్యార్థి లోకం భగ్గుమంది. నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుయువత, టీ ఎన్ ఎస్ ఫ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ, మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇకనైనా మీ కుటిల రాజకీయాలు ఆపకపోతే మీ ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పేదల చదువులపై వైసీపీ విషప్రచారం : ఎమ్మెల్యే కాలవ మండిపాటు




రాయదుర్గం (చైతన్యరథం): సర్కారు బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడకూడదనే దురుద్దేశంతో వైసీపీ నాయకులు మెగా డీఎస్సీ.పై విష ప్రచారం చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాయదుర్గంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులకు అమరావతిలో పండుగ వాతావరణంలో నియామక పత్రాలు అందజేసి, ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించే అవకాశం కల్పించిందన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణను అడ్డుకోవడానికి, ఫలితాలను నిలిపివేయడానికి వైసీపీ దాదాపు 170 కేసులు వేసిందని, అయినప్పటికీ ప్రభుత్వం అన్ని అడ్డంకులను అధిగమించి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి రికార్డు సమయంలో నియామకాలు పూర్తి చేసిందన్నారు. నారా లోకేష్‌కు దేశ వ్యాప్తంగా వస్తున్న ప్రశంసలను చూసి ఓర్వలేక రాజకీయ కక్షతో వైసీపీ నాయకులు డీఎస్సీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కష్టపడి చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వేలాది మంది యువతలో వైసీపీ నేతల వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 1995 నుంచి ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 13 డీఎస్సీలు నిర్వహించి సుమారు 1.90 లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వాలదేనని గుర్తుచేశారు. పేదల విద్యాభివృద్ధి పట్ల చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధతకు ఇదే నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని అడ్డుకోవడం, పేద పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం వైసీపీ నైజమని ఆరోపించారు. రాష్ట్ర ప్రగతికి, సంక్షేమానికి అడుగడుగునా అడ్డుపడుతున్న వైసీపీ కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు. రాజకీయాల్లో విషవృక్షంలా మారిన వైసీపీ రాష్ట్రానికి అవసరమా అనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణాంధ్ర సాధనే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మురళీమోహన్



చిత్తూరు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర సాధన ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ.., చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రగతికి చేయూతనందిస్తున్నారని వారు చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు అందిస్తున్న ప్రోత్సాహంతో మేము కూడా నిరుపేదలకు అండగా నిలుస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు. పూతలపట్టు నియోజకవర్గం, యాదమర్రి మండలం, 14 కండ్రిగలో సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి కెళ్ళి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. అదే సమయంలో స్థానికంగా నెలకొన్న సమస్యలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. కొన్ని సమస్యలను అధికారుల సమన్వయంతో అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. ప్రతి నెల ఒకటవ తారీఖునే అవ్వా తాతలకు పింఛలను అందిస్తూ, వారికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందన్నారు. ఏ ప్రభుత్వం చేయలేనని మంచి పనులను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఓటమి ప్రభుత్వం చేసి చూపుతోందని చెప్పారు. ప్రజాసేవే పరమావధిగా భావించి పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. అంతకుముందు 14 కండ్రిగలో నిర్మాణం మధ్యలోనే ఆగిన షాదిమహల్ ను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..షాదిమహల్ ను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించి, సకాలంలో పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆ ప్రాంత ముస్లిం సోదరులకు భరోసా ఇచ్చారు.







# లోకేష్ నిర్ణయంపై ప్రవాసాంధ్ర మహిళల జేజేలు

## సెయింట్ లూయిస్‌లో ఉత్సాహంగా పసుపు పండుగ

**సెయింట్ లూయిస్ (మిస్సోరీ):** యుగ పురుషుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103వ జయంతి, మినీ మహానాడులను అమెరికాలోని సెయింట్ లూయిస్ నగరంలో ఘనంగా నిర్వహించారు. అన్న ఎన్టీఆర్‌కు నివాళులర్పించి రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని వక్తలు కొనియాడారు. టీడీపీ యువ నేత, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఇటీవల మహానాడులో చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించడంపై ప్రవాసాంధ్ర మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ప్రతిపాదనకు సెయింట్ లూయిస్ ఎన్ఆర్ఐ టీడీపీ శ్రేణులు ఏకగ్రీవంగా మద్దతు పలికారు. మహిళా సాధికారతకు ఈ నిర్ణయం ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. యువ నేత లోకేష్ చేసిన ప్రతిపాదనను చరిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా మార్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నాయుడు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి తామంతా ఎల్లప్పుడూ అండగా ఉంటామని సెయింట్ లూయిస్ ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు తేజ్ మన్నవ, ప్రసాద్ జాస్తి, సందీప్ గంగవరపు, సుధాకర్ నర్రా, హరి కొమ్మనేని, చంద్ర నర్రా, సందీప్ కొలిపర్ర, మధు దాడ్ల, సాంబ మల్లిపెద్ది, నవీన్ కొమ్మినేని, సత్య చిగురుపాటి, కిషోర్ ఎరపోతిన, హరి పోట్ల, రోహిత్ గుత్తా, అరుణ్ కొడాలి, హనుమాన్ బొల్లినేని తదితరులు పాల్గొన్నారు.

# డెలావేర్‌లో ఘనంగా మినీ మహానాడు



**డెలావేర్:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత అమెరికా డెలావేర్‌లోని మిడిల్ టౌన్‌లో టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో మినీ మహానాడు, ఎన్టీఆర్ 103వ జయంతిలను ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో నేడు అమలవుతున్న ఎన్నో సంక్షేమ పథకాలు, సంస్కరణలకి ఎన్టీఆరే ఆద్యుడని వక్తలు ప్రశంసించారు. తెలుగు భాషని ముందు తరాలకు అందించడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. విశ్వ విఖ్యాత నటనా సార్వభౌముడు అయిన అన్న ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆబాలగోపాలంతో కలిసి అతిథులు కేక్ కట్ చేశారు. దార్శనికుడు, స్వర్ణాంధ్ర నిర్మాత అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా 25 శాతం విదేశీ పెట్టుబడులు సాధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నగర కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ పొన్నగంటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉపాధ్యక్షుడు శ్రీధర్‌బాబు ఆలూరు, శ్రీకాంత్ గూడూరు, హరిబాబు తూబాటి, కిషోర్ కూకలకుంట్ల, సందీప్ వెంపరాల కుటుంబం, సంగమేశ్వరరావు పంచుమర్తి, కల్యాణ్ నవానా కుటుంబం, నవీన్ గంటా, హేమతేజ, గీత, శ్రీలక్ష్మి, స్వప్న, శ్రీదేవి, అను సమన్వయకర్తలుగా వ్యవహరించి విజయవంతం చేశారు. పెన్సిల్వేనియా ఎన్ఆర్ఐ టీడీపీ నేత తిరుపతిరావు, మిత్రులు పాల్గొన్నారు.

# కువైట్‌లో వేడుకగా అన్న ఎన్టీఆర్ జయంతి



**కువైట్:** కువైట్ ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ జయంతి, మినీ మహానాడులను కన్నుల పండువగా నిర్వహించారు. ఫర్వానియా ప్రాంతంలోని ద్వైహి ప్యాలెస్ హోటల్లో నిర్వహించిన పసుపు పండుగకు టీడీపీ, జనసేన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి రాష్ట్ర పరిస్థితులు, విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్న విధానం, కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన యువ నేత నారా లోకేష్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్న విధానం, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అందిస్తున్న సహకారం గురించి కుదరవల్లి సుధాకరరావు వివరించారు. కేక్ కట్ చేసి అన్న ఎన్టీఆర్ 103వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మద్దిన ఈశ్వర్‌నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీడీపీ నేతలు మాలేపాటి సురేష్‌బాబు నాయుడు, బిల్లా రమేష్ యాదవ్, రషీదా బేగం, కొల్లి ఆంజనేయులు, పోలారపు బాబునాయుడు, కట్టా రామచంద్రయ్య నాయుడు, వెంకట సుబ్బయ్య, రాపాక రాజేష్, శిద్దా అంజనమ్మ, లాస్య రాజు, ఆశిష్ రాహుల్, శివ, గాదిరాజు, జనసేన నాయకులు కంచన శ్రీకాంత్‌బాబు, రామచంద్ర నాయక్, కువైట్ కన్వీనర్ ఆకుల రాజేష్, పెద్దలు దండు చంద్రశేఖర్, కో-కన్వీనర్లు ఆలి షేక్, ఇమ్మిడిశెట్టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# టీడీపీ ఎంపీలకు ఓస్లోలో ఘన స్వాగతం

## నార్వే టీడీపీ అధ్యక్షుడు వెంకట్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

**ఓస్లో (నార్వే):** ఐక్యరాజ్యసమితి ప్రతినిధి బృందం పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎంపీలు మతుకుమిల్లి శ్రీభరత్, బైరెడ్డి శబరి నార్వే రాజధాని ఓస్లో చేరుకున్నారు. వారికి నార్వే టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఏ దేశంలో ఉన్నా తెలుగు వారి అభిమానానికి ఈ స్వాగతమే నిదర్శనమంటూ... నార్వే టీడీపీ అధ్యక్షుడు వెంకట్‌ను మంత్రి లోకేష్ 'ఎక్స్'లో అభినందించారు. ఎంపీలకు స్వాగతం పలికిన వారిలో ఎన్ఆర్ఐ టీడీపీ నార్వే కో-ఆర్డినేటర్ రఘురామ్ చిట్టూరి, ఇండో-నార్డ్ కో-ఆర్డినేటర్లు సుబ్బారావు బోజెడ్ల, రవిచంద్ర నాగభైరవ, నార్వే తెలుగు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నాయుడు తర్రా, జ్యోత్స్న నాగభైరవ, బాలాజీ యాదవ్, దినేష్‌కుమార్ కంచర్ల, శ్రీహనుమ చిట్టి, వంశీకృష్ణ బండారు, శ్రీనివాస్ ఆదిమారప్ప కామేశ్వరరావు తదితరులు వున్నారు.

# నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

## ప్రవాసాంధ్రులకు వారధిగా నిలవడం నా అదృష్టం: కోమటి జయరాం

## నార్త్ అమెరికా ప్రత్యేక ప్రతినిధికి డల్లాస్‌లో ఘన సత్కారం






**డల్లాస్:** అమెరికాలోని తెలుగువారికి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండగలగడం తన జీవితానికి దక్కిన మహా భాగ్యమని ఉత్తర అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జయరాం కోమటి అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ పదవుల్లో చేయగల ప్రజాసేవ కంటే ప్రవాసాంధ్రులకు సేవలందించగల ఈ పదవి ఎంతో తృప్తినిస్తోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా మెలగుతానని చెప్పారు. డల్లాస్‌లో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోమటి జయరాం ఆత్మీయ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ ప్రవాసాంధ్రుల అవసరాలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు ప్రముఖులు వర్చువల్ విధానంలో ప్రసంగించారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ అమెరికాలోని తన వంటి అనేక మంది తెలుగువారికి జయరాం కోమటి గురువుతో సమానమని కొనియాడారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ తరపున ఆయనతో కలిసి తాను కూడా అమెరికా అంతటా పర్యటించానని గుర్తు చేసుకున్నారు. ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ జయరాం కోమటి బోళా మనిషి అని, రాష్ట్రంలో ఎంతో మంది పార్టీ నాయకులకు అండగా నిలిచారని వివరించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగం కాదలుచుకునే ప్రవాసాం ధ్రులకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తుందన్నారు. ప్రవాసాంధ్రులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో అనుసంధానం చేయగల కీలక బాధ్యతలను జయరాం కోమటి గొప్పగా నిర్వర్తించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అమెరికా పర్యటన, ప్రవాసాంధ్రులు అనగానే.. తన వంటి వారికి మొట్టమొదటగా గుర్తొచ్చే పేరు జయరాం కోమటి అని ప్రశంసించారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఎవరు అమెరికాలో పర్యటించినా సరే.. వారికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చూస్తూ జయరాం తలలో నాలుకలా మెదిలే వారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం ప్రతినిధులు గుళ్లపల్లి రామకృష్ణ, కేసీ చేకూరి, సుధీర్ చింతమనేని, సతీష్ కొమ్మన, బసంత్ కంభంపాటి, తేజ జాస్తి, అనిల్ తన్నీరు, తేజ బేతంపూడి, చందు కాజ తదితరులు పాల్గొన్నారు.



## యూఎస్‌తో ట్రేడ్ డీల్..

**99 శాతం చర్చలు పూర్తి**

**మంత్రి పీయూష్ గోయల్**

ఢిల్లీ: యూఎస్‌తో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో తొలి దశ త్వరలో అమల్లోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సోమవారం తెలిపారు. ఈ దిశగా చర్చలు 99 శాతం పూర్తయ్యాయని చెప్పారు. జూన్ 2-4 తేదీల్లో ఇరు దేశాల బృందాలు మిగిలిన అంశాలపై చర్చిస్తాయని చెప్పారు. చిన్న చిన్న అంశాలే మిగిలి ఉన్నాయని అన్నారు. త్వరలో తొలి దశ ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేస్తామని చెప్పారు. ఆ తరువాత రెండో దశకు సంబంధించిన చర్చలు కొనసాగుతాయని అన్నారు. ఈ ఒప్పందంపై చర్చల కోసం అమెరికా బృందం ఇప్పటికే భారత్‌కు వచ్చిన నేపథ్యంలో కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యా నికి సంబంధించి నాన్ టారిఫ్ అడ్డంకుల తొలగింపు, పెట్టుబడు లకు ప్రోత్సాహం, సప్లై చైన్ అంశాలకు సంబంధించిన సహకారం తదితర అంశాలపై ఇరు దేశాల బృందాలు చర్చిస్తున్నాయి. యూఎస్ ట్రేడ్ యాక్ట్ ప్రకారం విధిస్తున్న సుంకాల నుంచి రక్షణ కావాలని భారత్ ఈ చర్చల్లో భాగంగా అమెరికాను కోరుతోంది. చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని కేంద్ర మంత్రి గతంలోనూ చెప్పారు.

### నీట్ రీ ఎగ్జామ్‌పై

## సుప్రీంకోర్టు కీలక తీర్పు

**ఓంఆర్ విధానమే ఖరారు**



ఢిల్లీ: నీట్-యూజీ 2026 రీఎగ్జామ్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. జూన్ 21వ తేదీన జరగ బోయే నీట్ పున:పరీక్షను కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించాలనే పిటిషన్‌ను అత్యు న్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో పరీక్షను యథాతథంగా ఓఎంఆర్ పద్ధతిలోనే నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఈ కేసును విచారించిన సుప్రీం కోర్టు బెంచ్ పరీక్షా విధానాన్ని అకస్మాత్తుగా మార్చడం ఆచరణాత్మకంగా సాధ్యం కాదని పేర్కొంది. సమయాభావం,అలాగే పరీక్ష నిర్వహణ సంస్థ అయిన ఎన్‌టీఏపై ఉన్న భారీ నిర్వహణ ఒత్తిడిని పరిగణనలో కి తీసుకుని ఈనిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. పిటి షనర్లు,ముఖ్యంగా ఆర్‌జెడీ ఎంపీ సుధాకర్ సింగ్ దాఖ లు చేసిన పిటిషన్‌లో నీట్ పరీక్షలో సంస్కరణలు అవ సరమని వాదించారు. పరీక్షను పూర్తిగా డిజిటల్ విధా నంలో (సీబీటీ) నిర్వహించడంతోపాటు, ప్రశ్నపత్రాల భద్రత కోసం ఎన్‌క్రిప్టెడ్ సిస్టమ్ ఉపయోగించాలని, అలాగే కృత్రిమ మేధస్సు(ఏఐ) ఆధారిత నిఘా వ్యవస్థ లు అమలు చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రస్తుత పరీక్ష నిర్వహణ సంస్థ NTA స్థానంలో కొత్త స్వతంత్ర అథారిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిష నర్ డిమాండ్ చేశారు.అయితే సుప్రీంకోర్టు ఈదశలో తక్షణ మార్పులు అమలు చేయడం సాధ్యం కాదని స్పష్టంచేస్తూ రీ ఎగ్జామ్‌ను ఇప్పటికే ప్రకటించిన విధం గా ఓఎంఆర్ విధానంలోనే కొనసాగించాలని ఆదేశిం చింది. పరీక్షా వ్యవస్థలో విస్తృత సంస్కరణలు అవసర మని కోర్టు అంగీకరించినప్పటికీ,వాటిని అమలు చేయ డానికి సమగ్ర విధానపరమైన పరిశీలన అవసరమని పేర్కొంది.ఈకేసులో నీట్ పరీక్షా విధాన మార్పులపై సుదీర్ఘ విచారణను వేసవి సెలవుల అనంతరం చేపట్టా లని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో విద్యార్థులు, పరీక్షా వ్యవస్థపై దీర్ఘకాల ప్రభావం చూపే సంస్కరణల పై విస్తృతంగా చర్చ జరగనుంది.

# సుప్రీంకోర్టులో ఐదుగురు కొత్త న్యాయమూర్తులు



ఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఐదుగురు కొత్త న్యాయ మూర్తులను నియమించినట్టు కేంద్ర న్యాయశాఖ ప్రకటించింది. ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన పేర్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఈ నియామకాలు ఖరారయ్యాయి. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న వారిలో నలుగురు వివిధ రాష్ట్రాల హైకో ర్టుల ప్రధాన న్యాయమూర్తులు కాగా, మరొకరు సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది. కేంద్ర న్యాయశాఖ విడుదల చేసిన అధికారి క జాబితా ప్రకారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి పొందిన వారిలో జస్టిస్ చంద్రశేఖర్ (బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ షీల్ నాగు (పంజాబ్, హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ్ (మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), జస్టిస్ అరుణ్ పల్లి (జమ్మూకశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి), సుప్రీంకోర్టుకు చెందిన ప్రముఖ సీనియర్ మహిళా న్యాయవాది వి.మోహన ఉన్నారు.

# పశ్చిమబెంగాల్‌లో మంత్రివర్గ విస్తరణ

**మంత్రులుగా 35 మంది ప్రమాణస్వీకారం**




కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గాన్ని విస్త రించింది. సోమవారం 35 మంది బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రు లుగా ప్రమాణస్వీకారం చేశారు. కోల్‌కతాలోని లోక్ భవన్‌లో గవర్నర్ ఆర్.ఎన్.రవి వారితో ప్రమాణం చేయించారు. అర్జున్ సింగ్, తపస్ రాయ్, శరద్వాత్ ముఖర్జీ, జగన్నాథ్ ఛటోపా ధ్యాయ, శంకర్ ఘోష్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే స్వపన్ దాస్‌గుప్తా, దూద్ కుమార్ మోండల్, దీపక్ బర్మన్, మనోజ్ ఒరాన్, గౌరీ శంకర్ ఘోష్ సహా పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. దీంతో సీఎం సువేందు అధికారితో సహా పశ్చిమ బెంగాల్ కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 41కి చేరింది. రాష్ట్రంలో గరిష్ఠంగా 44 మంది మంత్రులు ఉండేందుకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1ఏ) అవకాశం కల్పిస్తోంది. కాగా, ఏప్రిల్ నెలలో రెండు విడతల్లో జరిగిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ఈ మేరకు కోల్‌కతాలో మే 9న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, నిసిత్ ప్రమాణిక్, అశోక్ కీర్తానియా, క్షుదీరామ్ టుడు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. వీరితో గవర్నర్ ఆర్.ఎన్.రవి ప్రమాణ స్వీకారం చేయించారు. తాజాగా మరో 35 మంది మంత్రులు బాధ్యతలు చేపట్టారు.

# ఇద్దరు ఎమ్మెల్యేలను బహిష్కరించిన టీఎంసీ





కోల్‌కతా: మమతాబెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సోమవారం ఇద్దరు ఎమ్మెల్యేలపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ ఎమ్మెల్యేలు సందీపన్ సహా, రితబ్రత బెనర్జీల ను పార్టీ నుంచి బహిష్కరించింది. వారి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతున్నందున వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్టు ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలకు భిన్నంగా ఇద్దరు ఎమ్మెల్యేలు కార్యక్రమాలు సాగిస్తుండటం, ప్రకటన లు ఇస్తుండటంతో వారిని పార్టీ నుంచి బహిష్కరిం చాలని ఏఐటీసీ క్రమశిక్షణా సంఘం నిర్ణయం తీసు కుందని రెండు వేర్వేరు నోటీసుల్లో టీఎంసీ పేర్కొం ది. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. అయితే ఎమ్మెల్యేలు ఎలాంటి పార్టీ వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడ్డారనేది ఆ నోటీసులో పేర్కొనలేదు. కాగా, పార్టీ నుంచి తమను బహిష్క రించడంపై సందీపన్ సహా, రితబ్రత బెనర్జీలు స్పం దించాల్సి ఉంది. కాగా, మమతాబెనర్జీ నివాసంలో గత ఆదివారం ఏర్పాటుచేసిన పార్టీ సమావేశానికి గైర్హాజరైన 60మంది ఎమ్మెల్యేలలో సందీపన్ సహా, రితబ్రత బెనర్జీ ఉన్నారు.సరైన విధివిధానాలు లేకుం డా సమావేశం జరిపినట్టు సందీపన్ బహిరంగ ప్రక టన చేయడంతో పాటు, నకిలీ సంతకాల కేసులో అభిషేక్ బెనర్జీపై కూడా ప్రశ్నలు గుప్పించారు. దీం తో ఇద్దరు ఎమ్మెల్యేలపై టీఎంసీ తక్షణ చర్యలకు దిగినట్టు చెబుతున్నారు. రితబ్రత బెనర్జీ సీపీఎం నుంచి 2017లో టీఎంసీలో చేరారు.2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఉలుబేరి యా పూర్బ నియోజక వర్గం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి రుద్ర ప్రసాద్ బెనర్జీపై 11,800ఓట్ల ఆధి క్యంతో గెలిచారు. కాగా, ఎంటాలీ నియోజక వర్గం నుంచి సందీపన్ సహా ఇటీవల పోటీ చేసి బీజేపీ అభ్యర్థి ప్రియాంక టిబ్రేవాల్‌పై 34,000 ఆధిక్యంతో గెలుపొందారు.



## లుధియానాలో విషాదం..

**విషవాయువు లీకై ముగ్గురి మృతి**

పంజాబ్: లుధియానాలో విషాదం చోటు చేసుకుంది. నగరంలోని ఓ పరిశ్రమలో విషవాయువు లీక్ కావడంతో ముగ్గురు కార్మికులు మృతిచెందగా, మరో నలుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఊపిరాడక ఇబ్బందులు పడిన వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు.ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాన్ని ఖాళీ చేయించి, భద్రతా చర్యలు తీసుకున్నారు. విషవాయువు ఎలా లీక్ అయిందనే విషయంపై అధికారులు దర్యా ప్తు ప్రారంభించారు. ఈఘటనతో కార్మికుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి, బాధ్యులపై చర్య లు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్

ఢిల్లీ: రాజ్యసభలో ఖాళీ స్థానాలు భర్తీ చేసేం దుకు కేంద్రం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్‌తో సహా 10రాష్ట్రాల్లోని రాజ్యసభ స్థానాలకు, మూడు రాష్ట్రాల శాసనమండలి స్థానాలకు ఈసీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నట్టు వెల్లడించింది. జూన్, జూలైలో 24 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈస్థానాలతోపాటు పదవీకాలం ముగి యకుండానే ఖాళీ అయిన మూడుస్థానాలకు ఉపఎన్నికలు నిర్వహించనున్నారు. దీంతో మొత్తం 27స్థానాలకు ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఈనేపథ్యంలో రాజ్యసభస్థానాలకు నోటిఫికేషన్ విడుదలచేసింది.నేటినుంచి ఈ నెల 8వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుం ది. 9న నామినేషన్ల పరిశీలన. నామినేషన్ల ఉప సంహరణకు జూన్ 11 వరకు గడువు తేదీగా ఈసీ ప్రకటించింది. ఎన్నికలు ముగి సిన రోజుసాయంత్రం 5గంటలనుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. బిహార్‌లోని తొమ్మిది రాష్ట్ర శాసనమండలి స్థానాలకు ఎన్నికలు జరగనుండగా ఒక స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు



**❑ ఇరాన్ రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కమాండ్ కేంద్రాలపై అమెరికా దాడులు**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మళ్లీ మొదటికి వచ్చాయి. శాంతి చర్చలు కొన సాగుతున్న దశలో ఇరు దేశాలు తాజాగా పరస్పర దాడులకు దిగాయి. ఇరాన్‌కు చెందిన రాడార్ వ్యవస్థలు, డ్రోన్ కమాండ్ కంట్రోల్ కేంద్రాలపై అమెరికా సైన్యం దాడులు నిర్వహించింది. దానికి ప్రతీకారంగా ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అమెరికా సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేసింది. అంతర్జాతీయ జలాల్లో ప్రయాణిస్తున్న తమ ఎమ్‌క్యూ-1 డ్రోన్‌ను ఇరాన్ కూల్చివేయడం, ఇతర దుందుడుకు చర్యలకు ప్రతిస్పందనగానే తాము దాడులకు దిగినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఇరాన్‌లోని గురుక్ నగరం, ఖేష్మ్ ద్వీపంలోని సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసినట్టు తెలిపింది. తమ దాడిలో ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, గ్రౌండ్ స్టేషన్, రెండు అటాక్ డ్రోన్లు ధ్వంసమైనట్టు పేర్కొంది. పూర్తిగా ఆత్మరక్షణ కోసమే ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. తమ సైనిక కేంద్రాలపై దాడుల కోసం అమెరికా ఉపయోగించిన ఎయిర్‌బేస్‌ను తాము లక్ష్యంగా చేసుకున్నామని ఐఆర్‌జీసీ ప్రకటించింది. అమెరికా ఎయిర్‌బేస్‌పై ఐఆర్‌జీసీ ఏరోస్పేస్ ఫైటర్స్ దాడి చేశాయని వెల్లడించింది. అయితే ఏ దేశంలోని ఎయిర్‌బేస్‌పై దాడి జరిగిందో ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. కాగా, ఇరాన్ ప్రయోగించిన కొన్ని క్షిపణులను కువైట్ ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థ సమర్థంగా అడ్డుకున్నట్టు కొన్ని గంటల క్రితం వార్తలు వచ్చాయి.



# సిందూర్ ఎఫెక్ట్

## అమెరికా సంస్థతో పాక్ ఒప్పందం

న్యూయార్క్: అమెరికాకు చెందిన కమర్షియల్ లాబీయింగ్, పబ్లిక్ రిలేషన్స్ సంస్థ 'ఎర్విన్ గ్రేవ్స్ స్ట్రాటజీ గ్రూప్ ఎల్‌ఎల్‌సీ'తో పాకిస్థాన్ కీలక ఒప్పందం చేసుకుందని యూఎస్ ఫారెన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్ (ఫారా) తెలిపింది. పాకిస్థాన్ ప్రభుత్వం, ఎర్విన్ గ్రేవ్స్ సంస్థ మధ్య మే 1న 1.2 మిలియన్ డాలర్స్ ఒప్పందం జరిగిందని వెల్లడించింది. పాకిస్థాన్ నెలకు 50 వేల డాలర్ల చొప్పున 24 నెలల పాటు 1.2 మిలియన్ డాలర్లు సంస్థకు చెల్లించనుందని పేర్కొంది. సంస్థ సేవలు మొదలుకావడానికి మూడు నెలల ముందే పాకిస్థాన్ 1,50,000 డాలర్లను సదరు సంస్థకు చెల్లించిందని తెలిపింది.

**ఒప్పందం ఎందుకోసమంటే..**

ఆపరేషన్ సిందూర్ తర్వాత అమెరికా, పాకిస్థాన్‌ల మధ్య దౌత్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరచటం కోసం వాషింగ్టన్‌కు కమర్షియల్ లాబీయింగ్, పబ్లిక్ రిలేషన్స్ సంస్థ 'ఎర్విన్ గ్రేవ్స్ స్ట్రాటజీ గ్రూప్ ఎల్‌ఎల్‌సీ'తో పాకిస్థాన్ ఈ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ అమెరికా దృష్టిలో పాకిస్థాన్ ఇమేజ్‌ను పెంచే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతుంది. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరుస్తుంది. ఆఫ్ఘనిస్థాన్ నుంచి వచ్చే సరిహద్దు ఉగ్రవాద ముప్పును పాకిస్థాన్ ఒంటరిగా ఎదుర్కొంటోందని, ప్రాంతీయ స్థిరత్వానికి పాకిస్థాన్ కీలకమని ఆ సంస్థ అమెరికాకు వివరించనుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అమెరికాకు పాకిస్థాన్ సరైన భాగస్వామి అని ప్రాజెక్ట్ చేయనుంది.

# అమెరికా డ్రోన్‌ను కూల్చేసిన ఇరాన్



టెహ్రాన్: అమెరికాకు చెందిన యూఎస్ ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చేశామని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. ఆదివారం తెల్లవారుజామున ఇరాన్ ఎయిర్ స్పేస్‌లోకి ప్రవేశించిన డ్రోన్‌ను ఎయిర్ డిఫెన్స్ యూనిట్స్ ధ్వంసం చేశాయని తెలిపింది. ఇరానియన్ న్యూస్ ఏజెన్సీ తస్నిమ్ తెలిపిన వివరాల మేరకు.. ఇరాన్ భూభాగంలోకి వచ్చిన యూఎస్ఎంక్యూ-1 డ్రోన్‌ను ఐఆర్‌జీసీ సర్వేలెన్స్‌లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ వెంటనే గుర్తించాయి. దాన్ని భద్రతా దళాలు అధునాతనమైన ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఉపయోగించి పేల్చేశాయి. ఈ విషయాన్ని ఇరాన్ అధికారులు ధ్రువీకరించారు. ఆ డ్రోన్ యూఎస్ ఆర్మీకి చెందినదని తెలిపారు. దాడులు చేసే ఉద్దేశంతోనే ఆ డ్రోన్ ఇరాన్ భూభాగంలోకి వచ్చిందని అన్నారు. కాగా, హర్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్, అమెరికా దేశాల మధ్య పోరు కొనసాగుతోంది. హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఇరాన్ నౌకాశ్రయాలపై దిగ్బంధాన్ని అమెరికా కొనసాగిస్తోంది. దిగ్బంధాన్ని ఉల్లంఘించిన నౌకలపై దాడులకు పాల్పడుతోంది. తాజాగా దిగ్బంధనాన్ని ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన ఓ కార్గో నౌకపై అమెరికా క్షిపణి దాడి చేసింది. గాంబియా జెండా కలిగిన ఆ కార్గో నౌక ఇరాన్ పోర్ట్ వైపు ప్రయాణిస్తుండగా అమెరికా హెల్‌ఫైర్ క్షిపణిని ప్రయోగించింది.

**దిగ్బంధం ఎత్తివేతపై ట్రంప్ పోస్ట్**

హర్మూజ్ జలసంధి ప్రాంతంలో ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా కొనసాగిస్తున్న దిబ్బంధనాన్ని త్వరలోనే ఎత్తివేయబోతున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆ ప్రాంతంలో మోహరించిన తమ యుద్ధ నౌకలను ఉపసంహరిస్తామని శుక్రవారం తెలిపారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ది ట్రూత్ సోషల్'లో ఓ పోస్టు పెట్టారు.



# హెచ్ 1 వీసా కనీస వేతనం పెంపు ప్రతిపాదన

## 13 యూఎస్ రాష్ట్రాల మద్దతు

అమెరికా: హెచ్-1బీ వీసాతో పాటు ఇతర వీసాల్లో కనీస వేతనాన్ని పెంచాలని ఇండియానా రాష్ట్ర (యూఎస్) అటార్నీ జనరల్ టాడ్ రోకిటా డిమాండ్ చేశారు. తక్కువ జీతాలతో విదేశీ ఉద్యోగులను అమెరికన్ కంపెనీలు నియమించుకుంటున్న వైనానికి ఫుల్ స్టాప్ పడాలని అన్నారు. హెచ్-1బీతో పాటు హెచ్-1బీ1, ఈ-3, పీఈఆర్ఎమ్ ప్రోగ్రామ్‌ల కింద ఉన్న విదేశీ ఉద్యోగుల కనీస వేతనాన్ని పెంచాలని అమెరికా కార్మిక శాఖ ఇటీవల ఒక ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది.




ఈ ప్రతిపాదనకు ఇప్పటికే 13 రాష్ట్రాలు మద్దతు ప్రకటించాయని ఆయన తెలిపారు. హెచ్-1బీ వీసాతో కంపెనీలు తక్కువ జీతాలకు విదేశీ వర్కర్లను నియమించు కుంటూ అమెరికన్లకు జాబ్స్‌ను దూరం చేస్తున్నాయని 13 రాష్ట్రాల కూటమి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ వీసాలతో వర్కర్ల సగటు వేతనం పెరగకుండా అడ్డుకుంటున్నాయని ఆరోపిస్తోంది. కొన్ని సంస్థలు అసలు అమెరికన్ ఉద్యోగుల గురించి ప్రయత్నించకుండానే నేరుగా హెచ్-1బీ వీసాల వారికి జాబ్స్ ఇస్తున్నాయని రాష్ట్రాల ప్రతినిధులు తెలిపారు. ఈ తీరుకు అడ్డుకట్ట వేసేందుకు ప్రస్తుత వీసా విధానంలోని రక్షణలను సరిపోవని వాదిస్తున్నారు. ఇంతకంటే హానికారక, విపత్కర కార్యక్రమం మరొకటి లేదని రోకిటా వ్యాఖ్యా నించారు. ఈ దిశగా గళమెత్తుతున్న రాష్ట్రాలను ముందుండి నడిపించే అవకాశం తనకు దక్కడం గర్వకారణమని అన్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తాను పూర్తి మద్దతు ఇస్తున్నానని తెలిపారు.

# పెళ్లయిన గంటల్లోనే విషాదం

**హెలికాప్టర్ ప్రమాదంలో భారత సంతతి పైలట్ దుర్మరణం**

అమెరికా: వివాహం బంధంలోకి ఎంతో సంతోషంగా అడుగు పెట్టిన కొన్ని గంటల్లోనే ఆ యువ పైలట్ ప్రాణాలు కోల్పోయారు. వివాహ వేడుకలో ఎంతో ఆనందంగా గడిపిన భారత సంతతి కుటుంబాలు ఒక్కసారిగా విషాదంలోకి వెళ్లిపోయాయి. అమెరికా లోని జార్జియా రాష్ట్రంలో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. కేరళలోని ఎర్నాకుళంకు చెందిన దేవ్ ఫిజీ కుటుంబం కొన్నేళ్ల క్రితం అమెరికాలోని అట్లాంటాలో స్థిరపడింది. దేవ్ ఫిజీ (25) అమెరికాలోని డెల్టా ఎయిర్‌లైన్స్‌లో పైలట్‌గా పని చేస్తున్నారు. దేవ్ ఫిజీకి కేరళ మూలాలున్న జెస్నితో వివాహం నిశ్చయమైంది. మే 29వ తేదీన జార్జియాలోని డాసన్ విలే ప్రాంతంలో వీరి వివాహం జరిగింది. ఇరు కుటుంబాలు ఈ పెళ్లిలో ఎంతో సంతోషంగా



గడిపాయి. వివాహ వేడుకల అనంతరం వధూవరులు రాత్రి పది గంటల సమయంలో డాసన్ విలే నుంచి అట్లాంటాకు హెలికాప్టర్‌లో బయలుదేరారు. ప్రతికూల వాతావరణం కారణంగా టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పర్వత ప్రాంతంలో ఆ హెలికాప్టర్ కూలిపోయింది. ఈ ఘటనలో పైలెట్‌తో పాటు దేవ్ కూడా చనిపోయారు. అయితే తీవ్ర గాయాలపాలైన వధువు జెస్ని ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన ఆమెను సహాయక బృందాలు రక్షించి హాస్పిటల్‌కు తరలించాయి. ప్రస్తుతం ఆమె హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదిక 30 రోజుల్లో వస్తుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# ఇరాన్ అధ్యక్షుడు రాజీనామా చేయనున్నారా?

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో విభేదాల కారణంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తన పదవికి రాజీనామా చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన తన రాజీనామా లేఖను ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీకి సమర్పించినట్టు వార్తలు వస్తున్నాయి. అమెరికా కేంద్రంగా నడిచే ఇరాన్ పత్రిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఇరాన్ పాలన పూర్తిగా ఐఆర్‌జీసీ కమాండర్ల చేతుల్లోకి వెళ్లిపోవడాన్ని సహించలేకే పెజెష్కియాన్ రాజీనామా చేసినట్టు సదరు పత్రిక పేర్కొంది.



# ఈ ట్రోఫీ అభిమానులకు అంకితం



## రజత్ పాటీదార్

బెంగళూరు: ఐపీఎల్ 2026 ఫైనల్ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటీదార్ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు. విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దాంతోపాటు ట్రోఫీని ఈసారి కూడా అభిమానులకే అంకితం చేస్తున్నట్లు వెల్లడించాడు. 'కోహ్లీ గురించి చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. కెరీర్‌లో అతడు సాధించలేనిది అంటూ ఏమీ లేదు. విరాట్ ఎంత గొప్ప ఆటగాడో కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. మైదానంలోనే కాదు.. బయట కూడా అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. జట్టులోని ప్రతి ఆటగాడితో మాట్లాడుతుంటాడు. క్రికెట్‌కు సంబంధించిన విషయాలే కాకుండా జీవితానికి ఉపయోగపడే అంశాలపై కూడా సూచనలు ఇస్తుంటాడు. నేను ఎప్పుడూ విరాట్ ను గమనిస్తూ ఉంటాను. నెట్స్‌లో అతడు చూపించే ఉత్సాహం, మ్యాచ్‌లో కనిపించే ఎనర్జీ ఒకేలా ఉంటాయి. అదే కోహ్లీ ప్రత్యేకత' అని పాటీదార్ వెల్లడించాడు. ఈ సీజన్‌లో విరాట్ 675 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

**ఈ సలానూ కప్ నమ్దు!**


'వరుసగా రెండో కప్పును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. ఫైనల్ కోసం ఇక్కడికి వచ్చాక గతేడాది జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయి. అప్పుడు ఎలా ఆడామో.. ఇప్పుడు కూడా అదే దూకుడును ప్రదర్శించాం. జట్టులోని ప్రతి బౌలర్‌ను నేను మెన్షన్ చేయాలి. కెప్టెన్‌గా ఇక్కడ నా ప్రయాణం అద్భుతం. గతేడాది మాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. కానీ ఈసారి అంచనాలు ఉన్నప్పటికీ ఒత్తిడి లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడాం. తొలి మ్యాచ్ నుంచే దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మేం ఎక్కడికి వెళ్లినా అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి ప్రోత్సహించారు. వారి కోసం ఏం చేసినా తక్కువే. ఈ సలానూ కప్ నమ్దు.. ఈ సారి కూడా ట్రోఫీని అభిమానులకే అంకితం చేస్తున్నా' అని పాటీదార్ వెల్లడించాడు.

## ఆర్సీబీ విక్టరీ పరేడ్..
# అభిమానులకు ఫ్రాంచైజీ కీలక సందేశం




బెంగళూరు: అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐపీఎల్ 2026 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించింది. వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడింది. దీంతో ఆర్సీబీ విక్టరీ పరేడ్ నిర్వహిస్తుందా? అనే చర్చ మొదలైంది. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత గతేడాది ఆర్సీబీ తొలిసారి కప్పును ముద్దాడిన సంగతి తెలిసిందే. అప్పుడు ఏర్పాటు చేసిన విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాట జరిగి 11 మంది మృతి చెందారు. ఆ ఘటన తీవ్ర చర్చనీయాంశం అయింది. దీంతో ఈ ఏడాది విజ యోత్సవ ర్యాలీ నిర్వహించడం లేదనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆర్సీబీ అధికారిక ఎక్స్ ఖాతాలో పెట్టిన ఓ పోస్ట్ ఈ వార్తలకు బలం చేకూర్చింది. అభిమానులకు కృతజ్ఞతలు చెబుతూ ఆర్సీబీ ఓ కీలక సందేశాన్ని విడుదల చేసింది. 'ఆర్సీబీ రెండోసారి ఐపీఎల్ ట్రోఫీ గెలిచింది. ఇది ఎంత అద్భుతమైన రాత్రి.. ఎంత గొప్ప అనుభూతి! ఆర్సీబీ అభిమానులందరికీ అభినందనలు. ఇది మీ విజయం. సంబరాలు చేసుకోండి కానీ ఆ సమయంలో బాధ్యతగా వ్యవహరించండి. మీ కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఇంట్లోనే ఈ విజయాన్ని ఆస్వా దించండి. ఈ ప్రత్యేక క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందించండి. వచ్చే ఏడాది తిరిగి స్టేడియంలో కలుద్దాం. అప్పటివరకు ఈ ఆనందాన్ని పంచుకుంటూ మాకు మద్దతుగా నిలవండి' అని ఆర్సీబీ ఎక్స్‌లో పేర్కొంది. దీంతో ఈ ఏడాది ఆర్సీబీ విక్టరీ పరేడ్ నిర్వహించడం లేదంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. గతేడాది ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట ఆర్సీబీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన సంగతి తెలిసిందే. భారీస్థాయిలో అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈసారి ఫ్రాంచైజీ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన కారణంగానే చిన్నస్వామిలో జరగాల్సిన ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు మార్చిన సంగతి తెలిసిందే.

## 180 చేసి ఉంటే మరోలా ఉండేది: గిల్



*గుజరాత్: ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీపై గుజరాత్ టైటాన్స్ పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఐదేళ్లలో రెండోసారి ఫైనల్ చేరిన జీటీ.. ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. రెండోసారి కప్పును ముద్దాడాలనే కలను సాకారం చేసుకోలేకపోయింది. బ్యాటర్లు, బౌలర్లు విఫలమైన వేళ.. జీటీ 155 పరుగులకే పరిమితమైంది. ఛేదనలో ఆర్సీబీ 18 ఓవర్లలో ఆటను ముగించింది. ఈ నేపథ్యంలో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓటమిపై స్పందించాడు. 'మేము 150-180 పరుగులు చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. పిచ్ చాలా నెమ్మదిగా ఉందని నేను భావించడం లేదు. తొలి నాలుగు ఓవర్లలో పేసర్లకు కొంత సహకారం లభించింది. ఆ సమయంలోనే మేం కీలక వికెట్లు కోల్పోయాం. మధ్య ఓవర్లలో కూడా వేగం పెంచలేకపోయాం. దీంతో ఆశించిన స్కోర్ చేయలేకపోయాం. ఇది ఫైనల్ మ్యాచ్. తక్కువ స్కోర్ చేసినా.. వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడితే గెలుపు అవకాశాలు ఉంటాయని భావించాం. కానీ అనుకున్న ప్రణాళికలు పక్కాగా అమలు చేయడంలో విఫలమయ్యాం. అదే మా ఓటమికి కారణమైంది' అని గిల్ వెల్లడించాడు.*

**ఒకవేళ కప్ గెలిచినా..**

'ఈ సీజన్‌లో మేం అద్భుత ప్రదర్శనలు కనబరిచాం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ.. మా ఆటలో లోపాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేశాం. ప్రతి అంశంలో మెరుగుదల కోసం కష్టపడ్డాం. ఈసారి ట్రోఫీని అందుకోలేకపోయాం. కానీ బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మేం మెరుగుపరుచుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. ఒకవేళ కప్ గెలిచినా కూడా సరిచేసుకోవాల్సిన అంశాల గురించి మేము చర్చించుకునేవాళ్లం' అని గిల్ తెలిపాడు. ఫైనల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. 8 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసింది. ఛేదనలో ఆర్సీబీ 18 ఓవర్లకే ఆటను ముగించింది. వరుసగా రెండోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది.

## గుజరాత్ టీమ్‌కు తప్పిన ప్రమాదం




అహ్మదాబాద్: ఐపీఎల్ 2026 ఫైనల్ ఓటమితో నిరాశలో ఉన్న గుజరాత్ టైటాన్స్ టీమ్‌కు మరో షాక్ తగిలింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం అహ్మదాబాద్ స్టేడియం నుంచి హోటల్‌కు తిరుగు ప్రయాణమైన బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. దీంతో వెంటనే ప్లేయర్లు, సహాయక సిబ్బంది బస్సులో నుంచి దిగిపోయారు. అదృష్టవశాత్తు అందరూ సురక్షితంగా బయట పడ్డారు. బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించినట్లు సమాచారం. జట్టు సభ్యులు దాదాపు గంటసేపు రోడ్డుపైనే వేచి ఉండాల్సి వచ్చింది. మరో బస్సు ఏర్పాటు చేసి క్షేమంగా ప్లేయర్లను, సిబ్బందిని హోటల్‌కు పంపించారు. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2026 ఫైనల్ పోరులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ జట్టు 5 వికెట్ల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. దీంతో రెండోసారి కప్పు అందుకోవాలన్న కల జీటీకి కలగానే మిగిలిపోయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. 155/8 స్కోరుకే పరిమితం అయింది. ఛేదనలో ఆర్సీబీ 18 ఓవర్లలోనే ఆటను ముగించి వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడింది. ఫైనల్‌లో ఓటమి బాధ నుంచి కోలుకోకముందే బస్సు ప్రమాదం భయాందోళనకు గురిచేసినప్పటికీ.. టీమ్ అంతా క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## వైభవ్ సూర్యవంశీ ఆదాయం ఎంతో తెలుసా?



రాజస్థాన్: ఐపీఎల్ 2026లో బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ.. అరుదైన రికార్డులు కొల్లగొట్టి పలు అవార్డులు అందుకున్నాడు. ఈ సీజన్‌లో 776 పరుగులు చేసి.. ఆరెంజ్ క్యాప్‌ను కైవసం చేసుకున్నాడు. 59 సిక్సర్ల క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టడమే కాకుండా ఏకంగా ఒకే సీజన్‌లో 72 సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. మరి ఈ కుర్రాడు ఐపీఎల్ 2026లో ఎంత డబ్బును సంపాదించాడో చూస్తే వైభవ్ సూర్యవంశీని ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లోనూ అదే మొత్తానికి రిటైన్ చేసుకుంది. ఈ డబ్బుతో పాటు వైభవ్ మ్యాచ్ ఫీజులు, పలు రివార్డులూ అందుకున్నాడు. మోస్ట్ వాల్యుబు ల్ ప్లేయర్‌గా రూ.15 లక్షలు, టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచి ఆరెంజ్ క్యాప్ అందుకున్నందుకు రూ.10 లక్షలు, సూపర్ స్ట్రైకర్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచినందుకు రూ.10 లక్షలతో పాటు టాటా సియెరా కారు, సూపర్ సిక్సెస్ ఆఫ్ ది సీజన్‌గా నిలిచినం దుకు రూ.10 లక్షలు, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్ అవార్డు సొంతం చేసుకున్నందుకు రూ.10 లక్షలు అందుకున్నాడు. కేవలం ఈ అవార్డుల ద్వారానే వైభవ్ రూ.55 లక్షల నగదు బహు మతిగా అందుకున్నాడు. ఇక బీసీసీఐ అమలు చేసే మ్యాచ్ ఫీజు విధానం ప్రకారం ప్రతి మ్యాచ్‌కు రూ.7.5 లక్షల చొప్పున ఆటగాళ్లకు చెల్లిస్తారు. వైభవ్ ఈ సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడటంతో మ్యాచ్ ఫీజుల రూపంలోనే రూ.1.20 కోట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. దీనికి తోడు పలుమార్లు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', 'ఎలక్ట్రిక్ స్ట్రైకర్ ఆఫ్ ది మ్యాచ్', 'మోస్ట్ సిక్సెస్ ఆఫ్ ది మ్యాచ్' వంటి అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఒక్కో అవార్డు కు రూ.1 లక్ష చొప్పున నగదు బహుమతి లభించింది. అన్నీ కలిపి చూస్తే, రిటైనర్ ఫీజు రూ.1.10 కోట్లు, మ్యాచ్ ఫీజులు రూ.1.20 కోట్లు, సీజన్ అవార్డుల ద్వారా రూ.55 లక్షలు, ఇతర మ్యాచ్ అవా ర్డుల నగదు బహుమతులతో కలిసి వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో రూ.2.85 కోట్లకు పైగా ఆదాయం పొందినట్లు తెలుస్తోంది. కేవలం 15 ఏళ్ల వయసులోనే విధ్వంసం సృష్టిస్తున్న వైభవ్.. ఇప్పుడు ఐపీఎల్‌లో అత్యంత విలువైన యువ క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు.

చైతన్య రథం
# సినిమా
మంగళవారం 2 జూన్ 2026 X




అప్పుడే మరో సినిమా...

# గోపీచంద్ 34 షూటింగ్ షురూ!

టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ ప్రస్తుతం 'భరత వర్ష: సాగా ఆఫ్ శూల' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సంకల్ప్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా ఈ మూవీ సెట్స్‌పై ఉండగానే గోపీచంద్ 34గా రాబోతున్న మరో సినిమాను కూడా లాంచ్ చేశాడు. పాపులర్ స్టంట్ మాస్టర్ వీ వెంకట్ ఈ సినిమాతో డెరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తుండటంతో మూవీ లవర్స్‌లో సినిమాపై ఆసక్తి నెలకొంది. మేలో లాంచ్ అయిన ఈ సినిమా షూటింగ్ ఫైనల్‌గా నేడు షురూ అయింది. ఈ చిత్రంలో అనార్కలి నాజర్ ఈ చిత్రంలో ఫిమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్యామ్ సీఎస్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70ఎఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి రీసెంట్‌గా విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేస్తుంది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామాగా సినిమా ఉండబోతోందని స్పష్టమవుతోంది. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు.



చేతులు విరగ్గొట్టుకోవడమే కాదు... రక్తం కూడా చిందిస్తా

# చనిపోయే వరకూ మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తా

## 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్లో రామ్‌చరణ్



రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా ఈ నెల 4న గ్రాండ్‌గా థియేటర్స్‌లో పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సోమవారం విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో అభిమానుల మధ్య గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ.. ఇది ప్రీ రిలీజ్ ఈవెంట్‌లా లేదు. సక్సెస్ మీట్‌లా ఉంది. నాన్న గారికి ఇది లక్కీయెస్ట్ సిటీ. ఆ లక్‌ని నేను కూడా ఇంటికి తీసుకెళ్దామని విజయవాడ వచ్చా. ఆర్టిస్ట్‌గా ఎన్నో కథలు వింటాను. కొన్ని కథలు విన్నప్పుడు నచ్చుతాయి, కొన్ని ఆశ్చర్యపరుస్తాయి. కానీ 'పెద్ది' కథ ఎక్కడో గుండెలో హృదయానికి చాలా దగ్గరకు హత్తుకునే కథ. నాన్న గారు చెప్పినట్టు పదేళ్లకు ఒకసారి వస్తుంది. ఈ కథ నాకు తీసుకొచ్చినందుకు సుకుమార్ గారికి ధన్యవాదాలు. నా సినిమా లైబ్రరీలో టాప్ సినిమా ఇది. పెద్ది నన్ను వ్యక్తిగతంగా మంచి దారిలో పెట్టింది. యాక్టర్‌గా సంతృప్తి ఇచ్చింది. ఇది నాకు బుచ్చి ఒక సినిమా కథలాగా చెప్పలేదు. ఒక మనిషి జర్నీ లాగా చెప్పారు. కింద పడిన మనిషి లేచి ఎలా నిలబడతారో అలాంటి కథ. అందరూ నా కష్టం గురించి మాట్లాడుతున్నారు. అరె ఇలాంటి కథ గురించి కాకపోతే ఇంకెప్పుడు కష్టపడతాం. భవిష్యత్తులో ఇండియా టాప్ నలుగురు దర్శకుల్లో బుచ్చిబాబు ఉంటాడు. ఇలాంటి సినిమా చేయడానికి మీరే కారణం. అభిమానుల ప్రేమ లేకపోతే సినిమాలు చేస్తామా. మీ కోసం చేతులు ఇరగ్గొట్టుకోవడం కాదు, రక్తం చిందించి మరీ పనిచేస్తా. నాన్న గారి కొడుకుగా, కళ్యాణ్ బాబాయ్ ఉన్నందుకు మీ కోసం చేస్తా. ఇది తప్ప నాకేం తెలియదు. నేను చనిపోయే వరకు మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తూనే ఉంటాను... రాసిపెట్టుకోండి. నాకు తెలిసింది సినిమా సినిమా సినిమా. నాకు వెళ్లాలని లేదు ఇక్కడే ఉండాలని ఉంది ఇలా అభిమానుల మధ్య. పెద్ది గాడి ఆత్మగౌరవాన్ని మీరంతా ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని దుర్గమ్మని కోరుకుంటున్నాను అని అన్నారు.



## పొల్లాచ్చిలో చిరు యాక్షన్

కథా నాయకుడు చిరంజీవి.. దర్శకుడు బాబీ కలయికలో ఓ సినిమా రూపొందుతోంది. "వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత వీళ్లిద్దరి నుంచి రానున్న రెండో చిత్రమిది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు. అనస్వర రాజన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమా ఈరోజు నుంచి పొల్లాచ్చిలో కొత్త షెడ్యూల్ను ప్రారంభించుకోనుందని తెలిసింది. దాదాపు రెండు వారాలకు పైగా సాగే ఈ షెడ్యూల్లో చిరుపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇది మాస్ అంశాలతో నిండిన పవర్ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్గా సిద్ధమవుతోంది. దీంట్లో చిరంజీవి పాత్ర రెండు కోణాల్లో కనిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## ట్రెండీ అనార్కలీలో నభా గ్లామర్ ట్రీట్



తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు. సుధీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్‌కు హీరోయిన్‌గా పరిచయమైన నభా మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత ఇస్మార్ట్ శంకర్‌తో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకుంది. మధ్యలో యాక్సిడెంట్ కారణంగా కొన్నాళ్ల పాటూ సినిమాలకు దూరంగా ఉన్న అమ్మడు ఇప్పుడు తిరిగి యాక్టివ్ అయింది.

ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న నభా, తాజాగా కొన్ని ఫొటోలను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. ఇందులో ఆరెంజ్ కలర్ లాంగ్ అనార్కలీ డ్రెస్‌లో తన అందాల్ని ఎలివేట్ అయ్యేలా పోజులిచ్చి వాటితో కుర్రాళ్ళకు నిద్ర పట్టనీయకుండా చేస్తోంది. అనార్కలీలో కూడా ఈ రేంజ్ అందాల ఆరబోత చేయొచ్చా అని షాకవుతూ కొందరు ఆమె ఫొటోలకు కామెంట్స్ చేస్తూ వాటిని నెట్టింట వైరల్ చేస్తున్నారు.



## అల్లు అర్జున్ రాకాలో...

అల్లు అర్జున్ హీరోగా కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్న చిత్రం 'రాకా' , ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఇందులో మలయాళ నటి ఫెమినా జార్జ్ భాగమయ్యారు. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్స్లో పాల్గొన్న ఫెమినా.... తాను ఈ క్రేజీ ప్రాజెక్టులో చేరినట్లు స్వయంగా వెల్లడించారు. "నేను అసలు 'రాకా' లాంటి పెద్ద ప్రాజెక్టులో భాగమవుతానని ఊహించలేదు. నా కెరీర్లో ఇప్పటివరకు చేసిన వాటిల్లో ఇది అత్యంత భారీ సినిమా. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ సినిమాలో నా పాత్ర నిడివి చిన్నదే అయినా... ఇంత గొప్ప ప్రాజెక్టులో భాగం కావడం కల నిజమైనట్లుగా ఉంది" అని ఫెమినా జార్జ్ తెలిపారు.